పెండింగ్ ట్రాఫిక్ చలాన్లు జమ చేయకుంటే వాహనం సీజ్




# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

కలెక్టరేట్లో కాల్ సెంటర్ ఏర్పాటు




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 234 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- గురువారం 21 ఆగస్టు 2025


## సభలో ప్లకార్డులు, బ్యానర్లు నిషేధం

**సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించొద్దు**

**విపక్షాలకు స్పీకర్ ఓం బిర్లా సూచన**




### ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్

## నామినేషన్

**- ప్రధాని మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ తదితరుల హాజరు**

న్యూఢిల్లీ,ఆగస్టు 20 (పీసీడబ్ల్యూ న్యూస్): ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ బుధవారంనాడు తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, మిగతా2లో...





## ఫలించిన తెలంగాణ ఎంపిల పోరాటం

**50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా**

**ఎంపిలను అభినందించిన మంత్రి తుమ్మల**

హైదరాబాద్, 20 (పీసీడబ్ల్యూ న్యూస్): రాష్ట్రంలో రైతులకు తగినంత యూరియా సరఫరా చేయాలంటూ కేంద్రంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు చేసిన మిగతా2లో...

### హైదరాబాద్ అభివృద్ధికి

## ఎందరో కృషి



**హైటెక్ సిటీ కడతామన్నా వ్యతిరేకించారు**

**అభివృద్ధిని కొనసాగించాలన్నదే మా పట్టుదల**

**మూసీ ప్రక్షాళనతో ముందుకు సాగుతాం**

**మరింత సుందర నగరంగా తీర్చిదిద్దుతాం**

**ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయ శంకుస్థాపనలో రేవంత్**

హైదరాబాద్,ఆగస్టు 20 (పీసీడబ్ల్యూ న్యూస్): గూగుల్ లాంటి ప్రముఖ సంస్థల్లో తెలుగువారు పెద్దపదవుల్లో ఉన్నారని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఎపి సిఎం చంద్రబాబు నాయుడు, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని అన్నారు. గచ్చిబౌలిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ ఆఫీసులకు సిఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మన ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువుకోవాలని పలు సంస్థలు నిర్మించారని, రాజీవ్ గాంధీ వల్లే ఇండియాలో ఐటి రంగం అభివృద్ధి చెందిందని తెలియజేశారు. మిగతా2లో...

### సాదాబైనామాలపై

## స్టే ఎత్తివేత

**త్వరలోనే 4లక్షల సాదాబైనామాలపై నిర్ణయం**

**మంత్రి పొంగులేటి వెల్లడి**




## ఆన్‌లైన్ గేమ్‌లకు ఇక చెక్

**- లోక్‌సభలో బిల్లు ప్రవేశ పెట్టిన కేంద్రమంత్రి**



న్యూఢిల్లీ,20 (పీసీడబ్ల్యూ న్యూస్): ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ఆగడాలు పెచ్చు మీరిన వేళ 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు - 2025'ను కేంద్ర ఐటీ-, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ప్రధాన లక్ష్యం.. ఈ - స్పోర్ట్స్, సోషల్ గేమ్స్‌కు ప్రోత్సాహం, ఆన్‌లైన్ మనీ గేమ్స్‌పై నిషేధం విధిస్తారు. అలాగే యువత, కుటుంబాలను ఆర్థిక, మానసిక, సామాజిక ముప్పుల నుంచి రక్షించడమే లక్ష్యంగా ఈ బిల్లును తీసుకు వస్తున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్, ఫాంటసీ స్పోర్ట్స్, రమ్మీ, పోకర్ వంటి గేమ్స్‌పై నిషేధం విధిస్తారు. ఈ - స్పోర్ట్స్‌కి అధికారిక గుర్తింపు, అలాగే శిక్షణా కేంద్రాలు, అకాడమీలు, పరిశోధన కేంద్రాల ఏర్పాటు-కు మార్గం సుగమం అవుతుంది. సోషల్, విద్యా గేమ్స్ అభివృద్ధికి కేంద్రం మద్దతు మిగతా2లో...



## రాజీవ్‌కు సిఎం తదితరుల నివాళి

హైదరాబాద్, 20 (పీసీడబ్ల్యూ న్యూస్):మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా... సెక్రటేరియట్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితరులు ఘనంగా నివాళి అర్పించారు. రాజీవ్ ఆశయాలను ముందుకు తీసుకుని వెళతామని, రాహుల్‌ను ప్రధానిని చేయడమే తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్, మండలి ఛీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్డెక్కారు

**ఎరువుల కోసం మళ్లీ క్యూల కట్టారు**

**కాంగ్రెస్ చరిత్రలో రైతులను ఆదుకున్న దాఖలా లేదు**

**ఈ దురవస్థలపై రైతన్నలు బాగా ఆలోచించాలి**

**కెసిఆర్ పాలనలో ఇంతటి దైన్యం ఏనాడూ రాలే**

**మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్**



హైదరాబాద్,20 (పీసీడబ్ల్యూ న్యూస్): పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదని.. మరి ఈ పరిస్థితి రాష్ట్రంలో ఎందుకు వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కోరుతున్నానన్నారు. హైదరాబాద్ నందినగర్ లోని నివాసం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. గత రెండునెలలుగా తెలంగాణలో ఊరు, ఏ పల్లె చూసినా తండోపతండాలుగా రైతులు, వారి కుటుంబ సభ్యులు మిగతా2లో...



## ఢిల్లీ సీఎం రేఖా గుప్తాపై దాడి..

**గట్టిగా చెంపదెబ్బ కొట్టి.. జుట్టు పీకేశాడు**

న్యూఢిల్లీ,20 (పీసీడబ్ల్యూ న్యూస్):ఢిల్లీ సీఎం రేఖా గుప్తాపై ఇవాళ దాడి జరిగింది.సీఎం నివాసంలో జన్ సున్వాయి కార్యక్రమం సమయంలో ఆ అటాక్ జరిగింది. మిగతా2లో...

### దేశ రాజకీయాల్లో చక్రం తిప్పుతున్న

## సిఎం రేవంత్



**రాహుల్ గాంధీ**

న్యూఢిల్లీ,ఆగస్టు 20 (పీసీడబ్ల్యూ న్యూస్): ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అనతి కాలంలోనే దేశ రాజకీయాల్లోకి దూసుకెళుతున్నారు. ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ సైతం ఒక దశలో శభాష్ అంటూ సిఎం రేవంత్‌ను ప్రశంసించారు. మొన్నటి వరకూ బిసి రిజర్వేషన్ల బిల్లు, తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఉప రాష్ట్రపతి పదవికి 'ఇండి' కూటమి అభ్యర్థి

మిగతా2లో...

## హైదరాబాద్‌లో మరో భారీ ఇన్వెస్ట్‌మెంట్ స్కాం

**ఏవి సొల్యూషన్స్ , ఐఐటి క్యాపిటల్స్ పేరుతో బురిడీ**

**సుమారు 850 కోట్లు వసూలు చేసినట్లు గుర్తింపు**




హైదరాబాద్,ఆగస్టు 20 (పీసీడబ్ల్యూ న్యూస్): హైదరా బాద్‌లో మరో భారీ ఇన్వెస్ట్‌మెంట్ స్కాం వెలుగు చూసింది. మాదాపూర్‌లో ఆధారంగా పనిచేసిన ఏవి సొల్యూషన్స్ , ఐఐటి క్యాపిటల్స్ పేరుతో పెట్టుబడిదారులను మోసగించిన ఘటన వెలుగులోకి వచ్చింది. సమాచారం ప్రకారం, 3200 మందికి పైగా బాధితుల నుండి సుమారు 850 కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు-అధికారులు గుర్తించారు. పెట్టుబడులు అన్నీ సురక్షితంగా ఉంటాయని, స్టాక్ మార్కెట్‌లో పెట్టితే అధిక లాభాలు వస్తాయని మాయ మాటలు చెప్పి డిపాజిటర్లను ఆకర్షించారు. పెట్టుబడిదారుల నుండి మిగతా2లో...

# సభలో ప్లకార్డులు, బ్యానర్లు నిషేధం

## సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించొద్దు

## విపక్షాలకు స్పీకర్ ఓం బిర్లా సూచన



**న్యూఢిల్లీ,ఆగస్టు 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** జూలై 21న ప్రారంభమైనప్పటి నుంచి ఉభయ సభల్లో బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్‌ఐఆర్ పక్రియపై చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే ప్రభుత్వం మాత్రం చర్చకు అంగీకరించడం లేదు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్ హౌస్‌లో, వెలుపల ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకుని నిరసనలు కొనసాగిస్తున్నారు. వారి నిరసనలతో పార్లమెంటు దద్దరిల్లుతోంది. దీంతో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభను వాయిదాల పర్వం కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో హౌస్‌లోకి బ్యానర్లు, ప్లకార్డులను తీసుకురావద్దని ప్రతిపక్ష ఎంపీలను బుధవారం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా కోరారు. చర్చలు సజావుగా సాగేందుకు ప్రతిపక్ష సభ్యులు సహకరించాలని స్పీకర్ కోరారు. ఎస్‌ఐఆర్‌పై చర్చకు డిమాండ్ చేస్తూ.. ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయడంతో సభకు అంతరాయం కలిగిందని స్పీకర్ తెలిపారు. కాగా, ఈ సందర్భంగా చెక్క కర్రలతో కట్టిన బ్యానర్లు సభలో సముచితం కాదు. మీలో చాలామంది నినాదాలు చేస్తారు, కర్రలు, ప్లకార్డులు, బ్యానర్లు తీసుకువస్తారు. కానీ వీటిని ఇలా సభకు తీసుకురావడం తగిన చర్య కాదు. మీరందరూ రాజకీయ పార్టీలకు చెందినవారు కాబట్టి.. మీరు సభకు సహకరించాలి అని స్పీకర్ ఓంబిర్లా ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి వ్యాఖ్యానించారు.

# ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ నామినేషన్

(మొదటి పేజీ తరువాయి)

నితిన్ గడ్కరి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా పలువురు మంత్రుల సమక్షంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను రాధాకృష్ణన్ సమర్పించారు. నామినేషన్ పక్రియలో భాగంగా నాలుగు సెట్ల పేపర్లు దాఖలు చేశారు. తొలి సెట్‌కు చీఫ్ ప్రపోజర్‌గా ప్రధాని ఉన్నారు. నామినేషన్ పత్రాల దాఖలుకు ముందు సీపీ రాధాకృష్ణన్ ప్రేరణా స్థల్ వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. నామినేషన్ పత్రాల దాఖలు అనంతరం సీపీ రాధాకృష్ణన్ విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేసారు. నామినేషన్ పత్రాల దాఖలుకు మంత్రులు, ఎన్డీయే నేతలతో కలిసి వెళ్లామని, ఉపరాష్ట్రపతి పదవికి రాధాకృష్ణన్ వన్నెతెస్తారని, దేశం మరింత ప్రగతి పథంలోకి వెళ్తుందని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 9న ఉప రాష్ట్రపతి ఎన్నికల జరగనుండగా, విపక్ష అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని నిలిపారు. ఉపరాష్ట్రపతి పదవికి ఎన్డీఏ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీపీ రాధాకృష్ణన్‌ను టీడీపీ ఎంపీలు అభినందించారు. ఆయన నామినేషన్ పత్రాలపై కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు, తెన్నేటి కృష్ణప్రసాద్ సంతకాలు చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్‌కే తాము మద్దతిస్తామని వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మూడ్రోజుల క్రితమే తమ పార్టీ అధినేత జగన్‌కు ఫోన్ చేసి మద్దతు కోరారని.. జగన్ ఆ మేరకు హామీ ఇచ్చారని తెలిపారు. ఒకసారి హామీ ఇచ్చిన తర్వాత తమ వైఖరి మార్చుకోబోమని స్పష్టంచేశారు.

# ఆన్‌లైన్ గేమ్‌లకు ఇక చెక్

(మొదటి పేజీ తరువాయి)

తెలుపుతోంది. తద్వారా భారతీయ విలువలతో గేమ్స్ ప్రోత్సాహం అందిస్తుంది. ఆన్‌లైన్ మనీ గేమ్స్ ప్రకటనలు, లావాదేవీలు నిషేధం - బ్యాంకులు, పేమెంట్ సిస్టమ్స్ బ్లాక్ చేస్తారు. కేంద్ర స్థాయిలో ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ- ఏర్పాటు-కు సంసిద్ధత. నిబంధనల ఉల్లంఘనకు జైలు శిక్షలు, రూ. కోట్లాది జరిమాన విధిస్తారు. డిజిటల్ ఇండియాలో సమతుల్యత, వినూత్నతకు ప్రోత్సాహం, సమాజ రక్షణకు ఈ బిల్లు పాటు-పడుతుందని కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ స్పష్టం చేశారు.

# ఢిల్లీ సీఎం రేఖా గుప్తాపై దాడి..

(మొదటి పేజీ తరువాయి)

తన సమస్యను చెప్పుకునేందుకు వచ్చిన ఓ వ్యక్తి సీఎం రేఖా గుప్తాపై అకస్మాత్తుగా దాడి చేశాడు. ఆ వ్యక్తి 30 ఏళ్ల ఉంటాడని బీజేపీ నేతలు చెబుతున్నారు. సీఎంపై దాడి చేసిన వ్యక్తిని.. అక్కడ ఉన్న సీఎం సిబ్బంది తక్షణమే అదుపులోకి తీసుకున్నారు. పబ్లిక్ మీటింగ్‌లో సమస్య చెప్పుకునేందుకు వచ్చిన వ్యక్తి ఎందుకు దాడికి పాల్పడ్డారన్న కోణంలో విచారణ నిర్వహిస్తున్నారు. గట్టిగా రెండు సార్లు ఆమె చెంపపై కొట్టినట్లు తెలుస్తోంది. జుట్టు పట్టుకుని మరీ బాదినట్లు చెబుతున్నారు. జుట్టు పట్టి పీకడంతో.. తలకు గాయాలైనట్లు తెలుస్తోంది.

# సాదాబైనామాలపై స్టే ఎత్తివేత

## త్వరలోనే 4లక్షల సాదాబైనామాలపై నిర్ణయం

## మంత్రి పొంగులేటి వెల్లడి



**హైదరాబాద్,ఆగస్టు 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** సాదా బైనామాలపై తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది.. సాదా బైనామాలపై గతంలో విధించిన స్టే ఎత్తేస్తూ నిర్ణయం తీసుకుంది కోర్టు. హైకోర్టు తాజా నిర్ణయంతో ఇప్పటికే పెండింగ్ లో ఉన్న తొమ్మిదిన్నర లక్షల దరఖాస్తులకు ఊరట లభించనుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 నవంబర్ 10 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించింది. ఆ తర్వాత సాదా బైనామాలపై స్టే విధించింది హైకోర్టు. సాదా బైనామాల అంశంపై బుధవారం విచారణ జరిపిన హైకోర్టు స్టే ఎత్తేస్తూ తీర్పు వెల్లడించింది. ఆర్ ఓ ఆర్ చట్టంలో సాదా బైనామా అంశాన్ని పొందుపర్చక పోవడంతో.. సుమారు తొమ్మిదిన్నర లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగులో ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.ఇప్పుడు సాదాబైనామాలపై ఉన్న స్టే ఎత్తేస్తూ హైకోర్టు నిర్ణయం తీసుకోవడంతో గత కొన్నేళ్లుగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు మోక్షం లభించనుంది. ఇదిలా ఉండగా.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సాదాబైనామాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే 4 లక్షల సాదాబైనామాలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల సమయంలో సాదాబైనామాలు క్లియర్ చేస్తామంటూ కాంగ్రెస్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే సాదాబైనామాలపై హైకోర్టు స్టే ఉండటంతో ఈ అంశం పరిష్కారానికి ప్రభుత్వానికి ఇబ్బంది ఉండేది. ఇప్పుడు కోర్టు తీర్పుతో సాదాబైనామాలను క్లియర్ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ వచ్చిందని చెప్పాలి.

# దేశ రాజకీయాల్లో చక్రం తిప్పుతున్న సిఎం రేవంత్: రాహుల్ గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

కావడం గమనార్హం. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న సంకల్పాన్ని చూసి రాహుల్ ముగ్దుడయ్యారు. రాష్ట్ర అసెంబ్లీలో బిల్లు పెట్టి కేంద్రానికి పంపించడమే కాకుండా ఆ తర్వాత మంత్రివర్గం ముసాయిదా ఆర్డినెన్స్‌ను గవర్నర్ ద్వారా కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు పంపించడం జరిగింది. అంతేకాకుండా బిసి రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయడం, దీనికి ప్రత్యేక రైలు ద్వారా కార్యకర్తలను తీసుకుని రావడం పట్ల కూడా అధిష్టానం సంతోషంగా ఉందని తెలిసింది. ఇదిలాఉండగా ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక విషయంలోనూ రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించారని తెలిసింది. ఇటీవల ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్ళినప్పుడు న్యాయకోవిధుడైన జస్టిస్ సుదర్శన్ రెడ్డిని పోటీకి పెడితే బాగుంటుందని అధిష్టానం దృష్టికి తెచ్చినట్లు సమాచారం. పొరుగు రాష్ట్రమైన తమిళనాడు నుంచి రాధాకృష్ణన్ ఎన్డీయే అభ్యర్థిగా ఉంటే తెలంగాణ నుంచి 'ఇండి' అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని పోటీకి పెట్టాలని సూచించారట. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించిన అభ్యర్థి పట్ల పార్టీ అధిష్టానం సానుకూలంగా స్పందించింది. దీంతో ముఖ్యమంత్రి సోమవారం జస్టిస్ సుదర్శన్ రెడ్డి నివాసానికి వెళ్ళి చర్చలు జరిపారు. ఈ మేరకు మంగళవారం జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఢిల్లీకి వెళ్ళడం జరిగింది. ఈ నెల 21న (గురువారం) జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్నారు. ముఖ్యమంత్రి కూడా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. **ఆంధ్రకూ ఆదర్శం..** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన మరి కొన్ని పథకాలూ ఇతర రాష్ట్రాలకూ ఆదర్శనంగా నిలుస్తున్నాయి. ఉదాహరణకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో, స్వాతంత్ర్య దినోత్సవం రోజు నుంచి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వమూ ఈ పథకాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. రైతు భరోసా వంటి పథకాలనూ ఇతర రాష్ట్రాలూ పరిశీలిస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూపుతున్న చొరవ పట్ల కాంగ్రెస్ అధిష్టానం సంతోషంగా ఉందని తెలిసింది.

# హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి

(మొదటి పేజీ తరువాయి)

మన ఐటి నిపుణులు పనిచేయడం ఆపేస్తే అమెరికా స్తంభించిపోతుందని, హైదరాబాద్ ను విశ్వనగరంగా నిర్మించుకోవాలని అన్నారు. హైటెక్ సిటి కట్టినప్పుడు అవహేళన చేశారని, హైదరాబాద్ దాహార్తి కోసం కృష్ణానదీ నుంచి నీటిని తరలించారని గత ప్రభుత్వాన్ని విమర్శించారు. హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యోతో పోటిపడుతోందని కొనియాడారు. రాష్ట్రంలో శాంతిభద్రతలతో కూడిన ఉద్యోగ భద్రత ఇచ్చామని, రాబోయే పదేళ్లలో బిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దుతామని చెప్పారు. మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారని మూసీ నది మురికిలో బతకాలని పేదలు ఎందుకు అనుకుంటారని రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణ రైజింగ్ 2047 తో అభివృద్ధి చేసుకుందామని, మూసీ పరివాహక ప్రాంతంలో నైట్ ఎకానమీ రావాలని ప్రభుత్వం కోరుకుంటుందని అన్నారు. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన జరగాలని అధికారులకు సూచించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేవు అని అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పిస్తోందని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకునే వారికి ప్రజలే అడ్డుకట్ట వేయాలని, మూసీ ప్రక్షాళన, ఫ్యూచర్ సిటి నిర్మాణం కొంతమందికి ఇష్టం లేదని మండిపడ్డారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి 2047 ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని, హైదరాబాద్ పాతబస్తీ.. ఓల్డ్ సిటి కాదని.. ఒరిజనల్ సిటి అని ప్రశంసించారు. మూసీ ప్రక్షాళనతో ఓల్డ్ సిటికి పూర్వ వైభవాన్ని తీసుకొస్తామని హామి ఇచ్చారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపించబోతున్నామని, అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించబోతున్నామని చెప్పారు. ప్రభుత్వానికి రూపాయి ఖర్చు లేకుండా కార్యాలయాలు నిర్మిస్తున్నామని, నగర అభివృద్ధిని అడ్డుకునే వారు మనకు శత్రువేనని రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు.

# ఫలించిన తెలంగాణ ఎంపిల పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

పోరాటం ఎట్టకేలకు ఫలించింది. తెలంగాణ రాష్ట్రానికి 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసేందుకు కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ మొత్తం ఈ వారంలో తెలంగాణకు సరఫరా చేస్తామని సదరు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దీంతో కర్ణాటక నుంచి 10,800 మెట్రిక్ టన్నుల యూరియా షిప్ మెంట్ ప్రారంభం కానుంది. ఈ వారంలో మరో మూడు షిప్‌మెంట్‌ల ద్వారా యూరియా సరఫరాకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు ఆదేశాలు జారి చేసింది. రాష్ట్రంలో యూరియా కొరతపై పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ ఎంపీలు ఆందోళనలకు దిగారు. దీంతో తెలంగాణ రైతాంగం యూరియా కోసం పడుతున్న కష్టాలు దేశానికి తెలిసింది. దీంతో కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రిత్వ శాఖ స్పందించింది. కేంద్రం తెలంగాణకు భారీగా యూరియా సరఫరా చేయడంపై రాష్ట్ర ఎంపీలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. ప్రతి పక్ష పార్టీలు రాజకీయ స్వార్థం కోసం చేసే కుట్రలపై ఆలోచన చేయాలంటూ రైతాంగానికి ఆయన కీలక సూచన చేశారు. తెలంగాణకు కేటాయించిన యూరియా సకాలంలో సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వం వివక్ష కారణంగానే రైతులకు ఇబ్బందులు ఏర్పాడ్డాయని తెలిపారు. తెలంగాణ రైతుల శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటు-ందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. తెలంగాణలో రైతులకు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రంలోని మోదీ సర్కార్ మీనమేషాలు లెక్కిస్తుందని రాష్ట్ర ప్రభుత్వంలోని అగ్రనేతలు ఆరోపించారు. అంతేకాకుండా.. బీజేపీ యేతర పాలిత రాష్ట్రలపై మోదీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందంటూ వారు మండిపడ్డారు. యూరియా కొరతపై దేశ రాజధాని ఢిల్లీ సాక్షిగా నిలదీయాలంటూ పార్టీ ఎంపీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సూచించిన సంగతి తెలిసిందే.

# కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్డెక్కారు

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కడికక్కడ అవస్థలు పడుతున్న పరిస్థితి, దయనీయమైన పరిస్థితి దేశం, రాష్ట్రం మొత్తం చూస్తున్నది. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిల్ల రాజకీయాలు చేయడం తెలుసు. బురదజల్లడం తెలుసు. కానీ, పనికివచ్చే ఒక్క పని చేతకాదని స్పష్టంగా తేలిపోయింది. చాతకాని కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన వల్ల రైతులు ఒక బస్తా ఎరువు దొరక్క ఆగమాగమవుతున్న పరిస్థితి రాష్ట్రంలో కనిపిస్తున్నది. చివరికి పంట అమ్ముకోవాలి.. పంట కొనాలే ప్రభుత్వం అంటే రైతులు అధికారుల కాళ్లపై పడే దుస్థితి ఉందన్నారు. నేడు ఎరువుల బస్తాల కోసం కూడా ఎక్కడికక్కడ రైతులు కాళ్లావేళ్లపడి అధికారులను బతిమిలాడుకునే పరిస్థితి కనిపిస్తున్నది. అధికారుల కాళ్లు పట్టుకునే దౌర్భాగ్యమైన పరిస్థితి కనిపిస్తున్నదని అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ చరిత్ర ఎన్నడూ కూడా రైతుల విషయంలో సానుకూలమైన చరిత్ర కాదు. రైతులకు మేలు చేసే చరిత్ర కాదు. ఇవాళ మళ్లీ ఒకసారి ఆనాటి రోజులు తెస్తామని హామీ ఇచ్చిందో కాంగ్రెస్ పార్టీ.. దానికి అనుగుణంగానే.. ఆనాడు అర్ధరాత్రి బాయికాడ పండుకునే దుస్థితి ఉండెనో.. ఇవాళ మరోసారి చివరి మహిళా రైతు ఎరువుల దుకాణం వద్ద పడుకునే దుస్థితి కూడా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పతనం మూలాన కనిపిస్తున్నది. కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వంలో ఆరు నెలల ముందే బఫర్ స్టాక్ తెప్పించి ఎక్కడికక్కడ గోదాములను సీజన్ మొదలుకాక ముందే నింపి పెట్టేది. భారత్‌లో ఎక్కడ యూరియా దొరికినా అక్కడి నుంచి తెప్పించి.. రైతుల కడుపులో చల్లకదలకుండా కూర్చునే విధంగా.. ఇంటికే ఎరువుల బస్తాలు పంపిన పరిస్థితిని కేసీఆర్ పాలనలో చూశాం. 4లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల సామర్థం ఉన్నది మేం బాధ్యతలు చేపట్టిననాడు. రైతులకు మేలు జరగాలని 24లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి సంవత్సరం, సంవత్సరన్నర లోపే తీసుకెళ్లిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదని కెటిఆర్ గుర్తు చేశారు. గోదాములు ఉన్నా, రైతువేదికలున్నా, కష్టపడే రైతులు ఉన్నా.. కేసీఆర్ కష్టపడి చేయించిన మిషన్ కాకతీయ చెరువులు, అద్భుతంగా కట్టిన కాళేశ్వరంతో సహా ప్రాజెక్టులు కళకళలాడుతున్నా.. కానీ, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం వానాకాలం సీజన్ మొదలైనా దున్నపోతుపై వానపడ్డట్లుగా ఉన్నది. కనీసం ప్లానింగ్ లేదు. సమీక్ష లేదు, సన్నద్ధ లేదు. ఎక్కడ ఆలోచన, ప్రణాళిక లేదు. ప్రణాళిక, అనుభవ రాహిత్యం, పరిపాలన చేతగానితనం, ఇతర అంశాలపై దృష్టిపెట్టడం వల్ల ఇవాళ రాష్ట్రంలో రైతులు అవస్థలు పడుతున్నరు. ఒక్కటంటే ఒక్కరోజు ముఖ్యమంత్రి వ్యవసాయంపై, ఎరువులపై సమీక్ష చేయలేదు. కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి విజ్ఞప్తి చేసింది లేదు. పేరుకు రాహుల్ గాంధీనికి కలిసేందుకు వెళ్లి.. ఏదో కాగితం ఇచ్చి రావడం కాదు. సీనియస్‌గా, సిన్సియర్‌గా ఇక్కడ ఏ పరిస్థితి ఉంది? ఎట్లా వ్యవసాయ విస్తరణ కేసీఆర్ హయాంలో జరిగింది? దానికి అనుగుణంగా ఎంత ఎరువు కావాలనే ఇండెంట్ ప్రభుత్వం నుంచి వెళ్లలేదు. ముందస్తు ప్రణాళిక తయారు చేయలేదు. దాని ఫలితంగానే రాష్ట్రంలో ఎరువుల కొరత కనిపిస్తుంది. కేసీఆర్ ఉన్న పదేళ్లు ఎన్నడూ లైన్లు లేవు. ఎరువుల కోసం కొట్లాడుకునే పరిస్థితి లేదు. పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కేటీఆర్ కోరారు.

# హైదరాబాద్‌లో మరో భారీ ఇన్వెస్ట్‌మెంట్ స్కాం

(మొదటి పేజీ తరువాయి)

సేకరించిన డబ్బును నిజమైన పెట్టుబడులుగా మార్చకుండా, నకిలీ అకౌంట్లలోకి మళ్లించారు. స్టాక్ మార్కెట్‌లో బలమైన కంపెనీల ద్వారా లాభాలు వస్తాయని ప్రచారం చేసినప్పటికీ, వాస్తవానికి మొత్తం మోసపూరిత కార్యకలాపమేనని అధికారులు ధృవీకరించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు, ఏవి సొల్యూషన్స్ డైరెక్టర్ గడ్డం వేణుగోపాల్ను పోలీసులు అరెస్ట్ చేశారు. అలాగే ఐఐటి క్యాపిటల్ -టెక్నాలజీస్ ఎం.డి శ్రియస్ పాల్ను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఏవి సొల్యూషన్స్‌కి అనుబంధంగా దాదాపు 10 షెల్ కంపెనీలు ఏర్పాటు- చేసినట్లు- దర్యాప్తులో తేలింది. ఈ కంపెనీల ద్వారా దేశంలో సేకరించిన నిధులను విదేశాలకు తరలించినట్లు- అధికారులు గుర్తించారు. ఏవి సొల్యూషన్స్, శ్రీనివాస అనల్టిక్, ట్రేడ్బుల్ -టె-క్నాలజీ, ఐఐటి క్యాపిటల్ -టె-క్నాలజీ పేర్లతో డబ్బులు వసూలు చేసినట్లు- సమాచారం. ఈ సంస్థలు తమను ఇఊ÷ూ, ఊ÷ూఇఐ లో నమోదు అయిన కంపెనీలుగా ప్రచారం చేసుకొని ప్రజలను నమ్మించారు. కానీ వాస్తవానికి పెట్టు-బడులు అన్నీ మోసపూరిత పథకాలే. పలు రాష్ట్రాల్లో కూడా ఈ కంపెనీలు ఇలాంటి మోసాలకు పాల్పడినట్లు- తెలుస్తోంది.

# ఎసిబికి పట్టుబడ్డ అటవీశాఖ ఉద్యోగి

**సూర్యాపేట,ఆగస్టు 20 (పీసీడబ్ల్యూ న్యూస్):**కోదాడలో ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అటవీశాఖ ఉద్యోగి లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. బుధవారం జరిగిన ఈ దాడులకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. కోదాడలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గా పని చేస్తున్న వెంకన్న చెట్ల వ్యాపారి నుంచి రూ. 20 వేలు లంచం డిమాండ్ చేశాడు. దీంతో ఏసీబీని ఆశ్రయించాడు బాధితుడు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు రూ. 20 వేలు లంచం తీసుకుంటు-ండగా వెంకన్నను రెడ్ హ్యాండెడ్ గా పట్టు-కున్నారు. వెంకన్నను అదుపులోకి తీసుకున్న అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నల్గొండ రేంజ్ ఏసీబీ డీఎస్పీ జగదీష్ చంద్ర ఆధ్వర్యంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసులో సోదాలు నిర్వహించారు అధికారులు.

# బిఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారు

**• బిఆర్ఎస్ నాయకులకు సహాయం చేయడం చేతకాదు, చేసిన వారిపై చిల్లర విమర్శలు • ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకారి రాజబాబు.**



**భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ఆగస్టు 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** 2020/7/2 తేదీన మెడిగడ్డ గేట్లు తెరవడం వాళ్ళ లెంకలగాడ్డ కి చెందిన ముగ్గురు విద్యార్థులు నీట మునిగి బి ఆర్ ఎస్ పాలనలో చనిపోతే కనీసం రూపాయి సహాయం చేయని చేతకాని దద్దమాలు, సహాయం చేసినా ప్రజా ప్రభుత్వం పై నిందలఆరోజు లెంకలగడ్డ విద్యార్థుల సహాయక చర్యలో బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొనలేదు,కనీసం ఆ కుటుంబాలని పరామర్శించని మీరు మాపై మా పార్టీపై ఆరోపణలఆరోజు విద్యార్థుల కుటుంబలను ఆనాటి ఎమ్మెల్యే దుద్దుల శ్రీధర్ బాబు ఆ కుటుంబాలను పరామర్శించి అండగా నిలబడ్డారు, ఆ కుటుంబాలకు ఆర్థిక సాయం చేసింది కూడా శ్రీధర్ బాబు గారు,బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో కనీసం పార్టీ పరంగా కానీ, స్థానిక జడ్పీ చెర్మన్ హెూదా లో కానీ ఆ కుటుంబ లకు చిల్లి గవ్వ సహాయం చేయని నాయకుడు పుట్ట మధుఇటీవల మేడిగడ్డ ఈతకు వెళ్లి అంబటిపల్లి గ్రామానికి సంబంధించిన విద్యార్థులు నీట మునిగి చనిపోతే, ఢిల్లీ పర్యటన రద్దు చేసుకొని ఆ కుటుంబాలని పరామర్శించి ప్రభుత్వపరంగా లక్ష రూపాయల ఎక్స్గ్రేషియా ,వారికి ఇందిరమ్మ ఇల్లు, అలాగే చనిపోయిన కుటుంబాలకు శ్రీధర్ బాబు స్థానిక నాయకుడు మాజీ సర్పంచ్ ఏరవెల్లి విలాస్ రావు ప్రతీ కుటుంబానికి 10,000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేయడంజరిగిందివిద్యార్థుల శివాలపై రాజకీయం చేయడానికి మహాదేవపూర్ ప్రభుత్వ హాస్పిటల్ కి వచ్చి అక్కడ మీడియా సమావేశం పెట్టి ముఖం చాటేసుకొని పోయినా బి ఆర్ ఎస్ నాయకుడు పుట్ట మధు ఆ కుటుంబనీకి చిల్లి గవ్వ ఆర్థిక సహాయం చెయ్యలేదుకనీసం సొంత కార్యకర్తలకి కూడా రూపాయి సహాయం చేయన వారు మాపై మా నాయకుడిపై విమర్శలమీ బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో కాళేశ్వరం నుండి మెదలుపెడితే అన్నారం,సూరారం లో ఎంతో మంది గోదావరిలో మునిగితె ఎవరికైనా ఒక్కరికీ రూపాయి నష్టపరిహారం ఇప్పించిన మొఖలేనా మీవిబి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు ఇద్దరు పిల్లలుచనిపోతేఆకుటుంబానికి సహాయం చెయ్యని నోరు,చిల్లర రాజకీయాలు చేయడానికి నోరు లెసింది అంటే మీ నాయకుడు ఎలాంటి వాడో మీరు అర్థం చేసుకోవాలి, రేపు మీకు జరిగిన రూపాయి సహాయం చెయ్యడు, మీడియా సమావేశం పెట్టి అటునుండి అంటే పారిపోయాడు కావచ్చు చూస్కోండిఇకనైనా చిల్లర విమర్శలు మానేసి, మానవత్వంతో మెలగాలని బి ఆర్ ఎస్ నాయకులను కోరిన మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకారి రాజబాబుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కొండగొర్ల సంతోష్ పాల్గొన్నారు

# పెండింగ్ ట్రాఫిక్ చలాన్లు జమ చేయకుంటే వాహనం సీజ్

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




**హన్మకొండ ఆగస్టు 20(పిసిడబ్ల్యు న్యూస్):** వ్యక్తిగత వాహనాలపై పెండింగ్ లో వున్న ట్రాఫిక్ చలాన్లు వాహన దారులు చెల్లించని పక్షంలో వాహనా న్ని సీజ్ చేస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ వాహన దారులకు హెచ్చరించారు.ఈ పెండింగ్ చలాన్ల పై వరంగల్ పోలీస్ కమిషనర్ కొరడా ఝూలిపిస్తూ ఓ ప్రకటన చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోజు, రోజుకి పెరిగిపోతున్న వాహనాల సంఖ్యతో పాటు, వాహన దారులు ట్రాఫిక్ నిబంధ నలు అతిక్రమించడంతో పాటు, ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వాహనాల ను నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకా శాలు అధికమవడంతో పోలీసులు తీసుకుంటున్న చర్యలను అతిక్రమించి వాహన దారులు వాహనాలను నడుపతు న్నారు. దీనితో పోలీసులు ట్రాఫిక్ నిబందనలు అతిక్రమించిన వాహనదా రులపై ఆఫ్లైన్, ఆన్లైన్ విధానం లో పోలీసులు ట్రాఫిక్ జరిమానాలు విధించడం జరుగుతొంది. విధించిన ట్రాఫిక్ జరిమానాలను సైతం వాహన దారులు సకాలం లో జరిమానాలను చెల్లించకుండా అలసత్వం వహించడం ద్వారా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 1,27,194 వాహనలపై మొత్తం 11,71,094 చలాన్లు పెండింగ్ లో వుండగా, వీటి మొత్తం సూమారు 33 కోట్ల 28 లక్షల రూపాయల్లో మొత్తం వాహన దారులు చెల్లించాల్సి వుంది. ఇందు లో వరంగల్ ట్రాఫిక్ పరిధిలో 3,35,450 చలాన్లు, కాజీపేట ట్రాఫిక్ పరిధిలో 3,60,423, హన్మకొండ ట్రాఫిక్ పరిధిలో 2,73,770 చలాన్లు పెండింగ్‌లో వున్నాయి. మిగితా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 2,01,451 చలాన్లు పెండింగ్ వున్నాయని ప్రసుత్తం జరిమానాలు చెల్లించని వాహనాల సంబంధించిన పూర్తి వివరాలు పోలీస్ కంప్యూట ర్ డాటా బెస్‌లో నమోదు కాబడ్డాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. పెండింగ్ ట్రాఫిక్ చలాన్ల ను క్లియర్ చేసేందుకు గాను ఇకపై వరంగల్ పోలీస్ కమిష నరేట్ పరిధిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని పోలీసుల తనిఖీ సమయాల్లో పెండిం గ్‌లో వున్న ట్రాఫిక్ చలాన్ల ను వాహన దారులు జమ చేయాల్సి వుంటుందని ఇకపై ఎవరైన పెండింగ్ చలాన్లు చెల్లించకుండా రోడ్లపై వస్తే ప్రస్తుతం నగరం లో అన్ని కూడళ్ళల్లో ఏర్పాటు చేసిన ఆటోమేటి క్ నంబర్ ప్లెట్ రికగ్నైషన్ కెమెరాల అధారంగా వాహన దారుడు ప్రయాణించే మార్గంలోని పోలీస్ ట్యాబ్‌లకు సమచారం వెళ్ళడం ద్వారా పోలీసులు వాహనాలను రొడ్డుపై నిలిపివేసి జరిమా నాలు క్లియర్ చేయడం జరుగుతుందని లేని పక్షం లో వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్లకు తరిలించడం జరుగుతుం దని, కావున వాహన దారులు తమ వాహనాలపై వున్న ట్రాఫిక్ జరిమానాల ను త్వరిత గతంగా చెల్లించాలని పోలీస్ కమిషనర్ వాహన దారులకు సూచించారు.

# యూరియా సక్రమ పంపిణీకి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలి

**• జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదు • జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు కేటాయింపు: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**






**హన్మకొండ ఆగస్టు 20(పిసిడబ్ల్యు న్యూస్):** జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదని, యూరియా సక్రమ పంపిణీకి ప్రణాళిక బద్ధంగాచర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా అధికారులు, వ్యవసాయ అధికారులు, ఎరువుల కంపెనీల ప్రతినిధులు, డీలర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూరియాను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు అవసరం మేరకు కేటాయించడం జరిగిందన్నారు. యూరియ సక్రమంగా పంపిణీలో వివిధ ఎరువుల కంపెనీల ప్రతినిధులు, ఎరువుల డీలర్లు సహకరించాలని కలెక్టర్ కోరారు. రెవెన్యూ పోలీస్ వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయం తో సక్రమ పంపిణీ జరిగేలా చూడాలని, పంపిణీలో ఎలాంటి అక్రమాలు చోటు చేసుకోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ముఖ్యంగా వ్యవసాయ అధికారులపై గురుతరమైన బాధ్యత ఉందన్నారు. ఉన్న యూరియా నిల్వలను నిజాయితీగా అవసరం ఉన్న రైతులకే పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు అనవసరంగా యూరియా ను నిల్వ ఉంచుకోవద్దని అవసరం ఉంటేనే యూరియాను తీసుకోవాల ని కలెక్టర్ సూచించారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కేంద్రాల వద్ద ఎక్కువ మంది రైతులు గుమ్మి గుడి ఉండకుండా ప్రణాళిక బద్ధంగా ప్రతిరోజు ప్రతి మండలంలో 3 గ్రామా ల రైతులకు యూరియా అందించేలా ముందస్తుగా టోకెన్లు అందజేసి, యూరియా పంపిణీ సమయంలో రైతులకు పంటల ఆరోగ్య దీపిక కార్డులలో పంపిణీ చేసిన యూరియా వివరాలు నమోదు చేయాలన్నారు.ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాల వద్ద ఎక్కువ మంది రైతులు వస్తున్న నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ ద్వారా ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు.యూరియా కు బదులు నానో యూరియా ప్రాముఖ్యతను వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. అందుకుగాను వివిధ ఎరువుల కంపెనీల ప్రతినిధులు, జిల్లాలోని 650 డీలర్ల వద్ద నానో యూరియా అందుబాటులో ఉంచుకుంటూ రైతులకు అవగాహన కల్పిస్తూ వినియోగించేలా ప్రోత్సహించాలన్నారు. ప్రగతిశీల రైతులకు నానో యూరియా లాభాల గురించి వివరిస్తూ వారి ద్వారా సామాన్య రైతులలో నానో యూరియా వాడకం పై చైతన్యం కల్పించాల న్నారు యూరియా సక్రమ సరఫరాలో భాగంగా అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ముఖ్యంగా యూరియా ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డి సి ఓ నీరజ, డిపిఓ కల్పన, డి ఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకు లు, మండల వ్యవసాయ అధికారులు, వివిధ ఎరువుల కంపెనీల ప్రతి నిధులు, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలి

**యువజన కాంగ్రెస్ కొండా యువసేన నాయకులు సిలివేర్ అనిల్**



**కురవి ఆగస్టు20(పి.సి.డబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి రానున్నస్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రజల మన్ననలు పొందాలని యువజన కాంగ్రెస్ కొండా యువసేన నాయకులు సిలివేర్ అనిల్ అన్నారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. మనం చేసిన మంచి పనులను చెప్పుకోవడంలో తప్పు లేదని అలా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులు తీసుకోవాలని కోరారు. పార్టీ పదవులు నామినేటెడ్ పోస్టులను పార్టీ పట్ల అంకితభావం చిత్తశుద్ధితో పని చేసే వారికి భవిష్యత్తులో కచ్చితంగా గుర్తింపు గౌరవం దక్కుతుందన్నారు. త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీ ప్రతిష్టకు ఇప్పటినుండే క్షేత్రస్థాయిలో దిగలని ఆయన అన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన అంబేద్కర్ సంఘం మండల కమిటీ

**• 50 కేజీల రైస్ అందజేత**



**చిట్యాల, ఆగస్టు 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన పర్లపెల్లి భద్రమ్మ కుటుంబాన్ని అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ పరామర్శించారు అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జన్నె యుగేందర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు బాధిత కుటుంబం పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కట్కూరి నర్సయ్య, ఆరెపెల్లి అంకూస్, బోట్ల రాజయ్య,శీలపాక రాజేందర్,అంబేద్కర్ నాయకులు అభిమానులు గుర్రం శంకర్, గురుకుంట్ల కిరణ్, కట్కూరి, సునీల్, ఆరేపెల్లి రాజు, గుర్రం అశోక్, కట్కూరి హరీష్, ఏకు మల్లేష్, మొలుగూరి సందీప్, తదితరులు పాల్గొన్నారు

# కలెక్టరేట్లో కాల్ సెంటర్ ఏర్పాటు: కలెక్టర్ డాక్టర్ సత్య శారద


**• 18004253424 టోల్ ఫ్రీ, 0870-2530812 9154252936 ఫోన్ నెంబర్లకు సంప్రదించండి**




**హన్మకొండ ఆగస్టు 20(పిసిడబ్ల్యు న్యూస్):** జిల్లాలో యూరియా కొనుగోలు, ఇతర సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాల ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సౌకర్యం ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ 18004253424 టోల్ ఫ్రీ నెంబర్ 0870-2530812, 9154252936 ఫోన్ నెంబర్లు జిల్లా లోని ప్రతి ఎరువుల విక్రయ దుకాణాల వద్ద ప్రదర్శించ డం జరుగుతుందని, యూరియా కొనుగొలు ప్రక్రియ, ఇతర సమస్యలను పై నంబర్లకు సంప్రదించి పరిష్కరించుకోవాలని కలెక్టర్ కోరారు.

# ఆరోగ్య కేంద్రం, ఇందిరమ్మ ఇండ్లు, కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి









**హన్మకొండ ఆగస్టు 20(పిసిడబ్ల్యు న్యూస్):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతి, కేజీబీవీ పాఠశాల, స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో పలు రికార్డులను తనిఖీ చేసి ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను గురించి వైద్యాధికారులు సిబ్బందిని అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి అడిగి తెలుసుకున్నారు ఎల్కతుర్తి లో పురోగతి లో ఉన్న పలువురు లబ్ధి దారులకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు కేజీబీవీ పాఠశాలను సందర్శించి విద్యార్థినులకు వండిన భోజన పదార్థాల ను పరిశీలించారు. విద్యార్థినులతో అదనపు కలెక్టర్ మాట్లాడి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శిం చి భూ భారతి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటు న్న చర్యల గురించి తహసీల్దార్ ప్రసాద్ రావు ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో రవి బాబు, పలు అధికారు లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏటీసీ పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా అదనపు కలెక్టర్



**హన్మకొండ ఆగస్టు 20(పిసిడబ్ల్యు న్యూస్):** ఐటిఐ/అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్స్ (ఏటీసీ) లలో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్ల ను హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో పలు ప్రభుత్వ ఐటిఐ లలో ప్రవేశాలకు సంబంధిం చిన పోస్టర్ల ను జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, అధికారులతో కలిసి విడుదల చేశారు. ఐటిఐ / ఏటీసీలలో అడ్మిషన్లు జరుగుతున్నాయని, ఈ నెల 28 దరఖాస్తులకు ఆఖరి తేదీ అని కాజీపేట ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ వెంకటేశ్వర రావు, హనుమకొండ ఐటిఐ ప్రిన్సిపల్ సక్రు, వరంగల్ ప్రిన్సిపల్ వేణు వెల్లడించా రు. పదవ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఐటిఐలో పలు కోర్సులకు అర్హులు అని పేర్కొన్నారు. అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్స్ హనుమకొండ, కాజీపేటలో ఉన్నాయని తెలిపారు. ప్రతి ఏటిసిలో కోర్సులు ఉన్నాయని, వీటిలో 172 సీట్లు ఉన్నాయన్నారు. ఐటిఐ/ ఏటీసీ లలో ప్రవేశాలకు సంబంధించి సెర్ప్ సీఈవో దివ్య, ఎడ్యుకేషనల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రాణా హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ కార్య క్రమంలో డి ఆర్ డి ఓ మేన శ్రీను, ఉపాధి శిక్షణ శాఖ ఆర్డిడి సీతారాములు, ఇతర అధికారులతో పాటు జిల్లా సమాఖ్య, మండల సభ్యులు పాల్గొన్నారు.

# మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు కన్నుమూత...





**కరీంనగర్ టౌన్,ఆగస్టు20(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా, మానకొండూరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ చిన్న అన్నయ్య కవ్వంపల్లి రాజేశం (67) రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి,బుధవారం అర్ధరాత్రి కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈ రోజు స్వర్గస్తులయ్యారు.రాజేశం మరణ వార్త మానకొండూరుతో పాటు కరీంనగర్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో విషాదం నింపింది. రాజేశం మృతితో సత్యనారాయణ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. రాజేశం మంచి మనసున్న వ్యక్తిగా, స్నేహశీలిగా పేరు పొందారు. ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.మృతుడి అంత్యక్రియలు ఈరోజు మధ్యాహ్నం వారి స్వగృహం కరీంనగర్ లో జరుగుతాయని కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఉర్దూ జర్నలిస్టులు, పలువురు రాజకీయ ప్రముఖులు, అభిమానులు హాజరుకానున్నారు.

# ఆగస్టు 21 నుంచి 23 వరకు 3 రోజుల పాటు మండలాల్లో ఆధార్ సవరణ క్యాంపులు: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, ఆగస్టు -20 (పిసిడబ్ల్యూన్యూస్):** ఆగస్టు 21 నుంచి 23 వరకు 3 రోజుల పాటు మండలాల్లో ఆధార్ సవరణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయం, పెద్దపల్లి, రామగుండం పట్టణాల లో మున్సిపల్ కార్యాలయాలలో ఆగస్టు 21 నుంచి 3 రోజుల పాటు ప్రత్యేక ఆధార్ క్యాంప్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఆధార్ వివరాలను అప్డేట్ చేసుకోవాలని, అంగన్వాడీ కేంద్రం లబ్ధిదారులు ఆధార్ వివరాలు అప్డేట్ చేసుకుని పోషణ్ ట్రాకర్ ఎఫ్.ఆర్.ఎస్ 100 శాతం నమోదు చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# దొమ్మటికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**హన్మకొండ ఆగస్టు 20(పిసిడబ్ల్యు న్యూస్):** పిసీసీ రాష్ట్ర మాజీ ఉపాధ్య క్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు దొమ్మటి సాంబయ్య ను యూత్ కాంగ్రెస్ పరకాల నియోజక వర్గ ఉపాధ్య క్షుడు మచ్చ రాజేష్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాడి వివేక్ రెడ్డి, శనిగరపు రాజేంద్ర ప్రసాద్ సాజన్ మంగళపల్లి చందు యూత్ కాంగ్రెస్ పరకాల నియోజక వర్గ నాయకులు మాదాసు సృజన్ కుమార్ శనిగరపు లెనిన్ లు హనుమకొండ భవాని నగర్ లో కలిసి జన్మదినోత్సవ శుభాకాం క్షలు తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా పూల బోకే అందించి శాలువాతో సత్కరించి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ జేశారు ప్రజా నేతగా సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న సాంబ య్య నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు.

# సున్ని మర్కజీ మీలాద్ కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ

- చివరిరోజు ప్రధాన ర్యాలీలో బ్యాండ్ మేళా, డిజె సౌండ్ సిస్టం స్పీకర్లు, బైక్ ర్యాలీలు నిషేధించాం
- సున్నీ మర్కజీ మీలాద్ కమిటీ అధ్యక్షుడు హఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి స్పష్టం



**కరీంనగర్ టౌన్ ఆగస్టు 20(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈద్ మీలాదున్నబి మహనీయ మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకల సందర్భంగా సున్నీ మర్కజీ మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో 12 రోజుల ఆధ్యాత్మిక సదస్సులకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళిక పోస్టర్ ను (గోడ పత్రిక) బుధవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా సున్నీ మర్కజీ మిలాద్ కమిటీ అధ్యక్షుడు హఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, మౌలాన అబ్దుల్ ఖయ్యూమ్ జియాయి మాట్లాడుతూ గత ఏడాది మాదిరిగా ఈ ఏడాది కూడా ఘనమైన ఏర్పాట్లు చేశామన్నారు. ఆగస్టు 24నుంచి సెప్టెంబర్ 04వరకు 12రోజులపాటు ఆధ్యాత్మిక సదస్సులు (జల్సా) ఉంటాయని తెలిపారు. ఈనెల 24న మహ్ఫిలే దరూద్ షరీఫ్ జామా మస్జిద్, , 25న మహిఫిలే దరూద్ షరీఫ్ కరీముల్లా షా దర్గాహ్, 26న మస్జీద్ నబీ డాక్టర్ స్ట్రీట్ లో జల్సా, 27న దారుస్సలాం ఎంఐఎం కార్యాలయంలో దరూద్ షరీఫ్ మహిఫీల్, 28న సాలార్ చౌక్ జల్సా, 29న మస్జిద్ ఫజ్లే హఖ్ దరూద్ షరీఫ్ మహిఫిల్, 30న మస్జిద్ బిలాల్ వద్ద జల్సా, 31న ఐబీఏ గార్డెన్ జల్సా, సెప్టెంబర్ 01న మహబూబియా మస్జిద్ హుస్సేనీపురాలో జల్సా, 02న ఆజం గెస్ట్ హౌజ్ ఖాన్ పురలో మహిళల ఆధ్యాత్మిక సదస్సు ఉదయం 11నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు, 03న ఆమేర్ నగర్ మధు గార్డెన్లో జల్సా, 04న రాజీవ్ చౌక్ మస్జిద్ అస్లామి ఎదుట చివరి జల్సా ఈఆధ్యాత్మిక సదస్సులు నిర్వహించబడుతాయని చెప్పారు. అన్ని ఆధ్యాత్మిక సదస్సులు దరుద్ షరీఫ్, జల్సాలు ఇషా నమాజ్ తర్వాతనే ఉంటాయన్నారు. . చివరి రోజు మహమ్మద్ ప్రవక్త జన్మదినం రోజున మిలాదున్నబి సందర్భంగా నగరంలోని జామ మస్జిద్ ప్రాంగణం నుండి ర్యాలీగా బయలుదేరి వివిధ చౌరస్తాల మీదుగా టవర్ సర్కిల్, రాజీవ్ చౌక్ మీదుగా సయ్యద్ కరీముల్లాషా దర్గాహ్ వద్ద ముగుస్తుంద న్నారు. సున్ని మర్కజి మీలాద్ కమిటీ ఆధ్వర్యంలో కొనసాగే ర్యాలీలో ఎలాంటి డీజే సౌండ్ సిస్టం స్పీకర్ బాక్స్ లు ఉండవని బ్యాండ్ మేళా సైతం ఉండదని బైక్ ర్యాలీలు పూర్తిస్థాయిలో తమంతట తామే స్వీయ నిషేధం పాటిస్తున్నామని స్పష్టం చేశారు. నగరంలో నిర్వహించే బైక్ ర్యాలీకి సున్నీ మర్కజి మీలాద్ కమిటీకి ఎలాంటి సంబంధం ఉండబోదని చెప్పారు. 12 రోజుల పాటు నగరంలో జరిగే ఈకార్యక్రమాలకు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి సున్నీ ఇస్లామీయ ధార్మిక పండితులు వస్తున్నట్లు తెలిపారు. ఈ ఆధ్యాత్మిక సదస్సులను..చివరి రోజు ర్యాలీని నగర ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజ యవంతం చేయాలని పిలుపునిచ్చారు. మౌలానా ఖయ్యూమ్ జియాయి, అబ్దుల్ కరీం జాహిద్, సయ్యద్ షా యుసుఫోద్దీన్ ఖాద్రి రియాజ్, సలావుద్దీన్ ఖాద్రి, సయ్యద్ అబ్బాస్ హుస్సేన్, యూసుఫ్ బేగ్, ఆయుబ్ ఖాన్, హాబీబుద్దిన్ ఖాద్రి, ఖాజా ఖురేషి, సయ్యద్ బిలాలొద్దిన్ ఖాద్రి, సయ్యద్ యూసుఫ్ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

# పెగుడ మల్లవ్వ మిస్సింగ్ కేసు హత్యగా వెలుగులోకి...

**గంగాధర, ఆగస్టు 20(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం గంగాధర పోలీస్‌స్టేషన్ పరిధిలో పేగుడ మల్లవ్వ మిస్సింగ్ కేసు విచారణలో హత్య కేసుగా మారింది.సంఘటన వివరాలు 17 ఆగస్టు రోజున గంగాధర గ్రామానికి చెందిన పేగుడ మల్లవ్వ కనపడటం లేదని ఆమె బంధువు ఈరవేణి రాయమల్లు చేసిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ బి. వంశీ కృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తు లో భాగంగా మల్లవ్వను గంగరాజు (30, నాగిరెడ్డిపూర్) సూచనల మేరకు దేవునూరి సతీష్ (30), దేవునూరి శ్రావణ్ (26) మరియు సహచరులు కిడ్నాప్ చేసి, గంబిరావుపేట శివారులోని పేదమ్మ స్టేజి వద్ద అడవిలో హత్య చేసి, ఆమె ఆభరణాలు దోచుకొని, శవాన్ని చెత్త కుప్పలో పడవేసినట్లు బయటపడింది. **పట్టుబడ్డ నిందితులు**

1.దేవునూరి సతీష్ s/o స్వామి, 30 ఏళ్లు, SC-మాదిగ, రా/మల్కాపూర్ (కొత్తపల్లి మండలం) 2. దేవునూరి శ్రావణ్ s/o వెంకటయ్య, 26 ఏళ్లు, SC-మాదిగ, రా/మల్కాపూర్ (కొత్తపల్లి మండలం)ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. **పరారీలో ఉన్న నిందితులు**ప్రధాన నిందితుడు గంగరాజు మరియు మరికొందరు సహచరులు ఇంకా పరారీలో ఉన్నారు.నేర చరిత నిందితుడు దేవునూరి శ్రావణ్ పై గతంలో కొత్తపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజా కేసు మరియు కొట్లాట కేసులు నమోదు అయినట్లు విచారణలో తెలిసింది.స్వాధీనం చేసిన వస్తువులు రెండు సెల్ ఫోన్లు, స్విఫ్ట్ డిజైర్ కారుఆపరేషన్‌లో పాల్గొన్న అధికారులుఈ ఆపరేషన్‌ను ఏసీపీ విజయకుమార్ (కరీంనగర్ రూరల్) ఆధ్వర్యంలో, సీఐ ఏ. ప్రదీప్ కుమార్ (చొప్పదండి), ఎస్ఐ బి. వంశీ కృష్ణ (గంగాధర) మరియు ఇతర పోలీస్ సిబ్బంది విజయవంతంగా నిర్వహించారు.



# రోగులకు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించాలి



**ఆస్పత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి**

**రైతులకు సరిపడా యూరియా సరఫరా**

**సుల్తానాబాద్ మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ,సుల్తానాబాద్, ఆగస్టు -20(పిసిడబ్ల్యూన్యూస్):** సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రి ఆవరణ చుట్టు విద్యుత్ దీపాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. 12 లక్షల 50 వేల రూపాయల నిధులతో నూతనంగా కొనుగోలు చేసిన అల్ట్రా సౌండ్ స్కానింగ్, ఎన్.ఎస్.టి యంత్రాలను కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం సుల్తానాబాద్ మండలంలో ప్రాథమిక ఆరోగ్య సహకార సంఘం గోడౌన్ ను, ఎరువుల షాప్ తనిఖీ చేశారు. ఎరువుల విక్రయం వివరాల రిజిస్టర్ పక్కగా మెయింటైన్ చేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని ఎక్కడ కొరత లేదని, పంట విస్తీర్ణం ఆధారంగా యూరియా రైతులకు అమ్మాలని, ప్రస్తుత అవసరాలకే కొనుగోలు చేయాలని అనవసరంగా యూరియా నిల్వ చేయవద్దని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సుల్తానాబాద్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమా దేవి, మున్సిపల్ కమిషనర్ రమేష్, మండల వ్యవసాయ అధికారి నాగార్జున, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.




# మాకు న్యాయం చేయాలి: ఐటీఐ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు పులి శ్రీనివాస్ రెడ్డి



**పెద్దపల్లి ఆగస్టు - 20 (పిసి డబ్ల్యూన్యూస్):** పెద్దపల్లి పట్టణం శాంతినగర్ నగర్ లో తాము కొనుగోలు చేసిన భూముల్లో ఇళ్ల నిర్మాణాలు చేపట్టకుండా అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఐటీఐ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు పులి శ్రీనివాస్ రెడ్డి జిల్లా అధికారులను కోరారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శాంతినగర్ లో గతంలోనే డబ్బులు చెల్లించి భూములు కొనుగోలు చేసిన వ్యక్తులు వారి స్థలాల్లో ఇండ్ల నిర్మాణాలు చేపడితే పట్టణానికి చెందిన రాంసింగ్, అతని కుటుంబీకులు, అనుచరులు ఆభూములు మావెనంటూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. తమ స్వంత స్థలాన్ని ఇతరులకు అద్దెకు ఇస్తే కూరగాయలు దుకాణం ఏర్పాటు చేసుకోగా రాంసింగ్ అడ్డుకున్నాడని వాపోయారు. ప్లాట్ కొన్న వ్యక్తి ఖాళీగా ఉంచితే ఆభూమి మాదేనని అడ్డుపడుతున్నారని గోడు వెళ్లబోసుకున్నారు. ఖాళీ ప్లాట్లలో ఇండ్ల నిర్మాణాలు చేపట్టకుండా అడ్డుకుంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని, వారి నుండి మాకు రక్షణ కల్పించి కష్టపడి కొనుక్కున్న ప్లాట్లలో నిర్మాణాలకు అడ్డుపడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు. ఆయన వెంట జి. క్రిష్టారెడ్డి ఉన్నారు.

# భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన కాట



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారతదేశ మాజీ ప్రధానమంత్రి, స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారి జయంతి సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ గారు వారి నివాసంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి, ఆయన స్మృతిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ "రాజీవ్ గాంధీ ఆధునిక భారతానికి పునాది వేసిన దూరదృష్టి కలిగిన నాయకుడని, ఐటీ, టెలికాం విప్లవానికి దారి తీసారన్నారు. ఆయన కలలను నెరవేర్చడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ధర్మం" అని పేర్కొన్నారు.పటాన్ చెరువు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకతలు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (పిసిడబ్ల్యు న్యూస్):** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం, మండలానికి చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. మొత్తం 25 సీఎంఆర్ఎఫ్ చెక్కుల గాను వాటి విలువ రూ.579000 రూపాయలు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు రావడానికి కృషిచేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.మధ్యవర్తత్వం లేకుండా నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు సూచించారు

## కాంగ్రెస్ పార్టీ నాయకులకు కాటా పరామర్శ

### - కార్యకర్తలను కడుపులో పెట్టి చూసుకుంటున్న కాట దంపతులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (పిసిడబ్ల్యు న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఇమామ్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆది మల్లేష్ అమ్మగారు ఇటీవల ప్రమాదవశాత్తు ఆక్సిడెంట్ కు గురై ప్రస్తుతం పెనేషియా మెరిడియన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ హాస్పిటల్‌కు వెళ్లి ఆమెను పరామర్శించారు. ఈ క్రమంలో వారికి అండగా ఉంటానని తెలిపారు.

## పటాన్‌చెరులో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కాట శ్రీనివాస్ గౌడ్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (పిసిడబ్ల్యు న్యూస్):** పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన ఏడుమంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూపాయలు 3,77,500 విలువైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ స్వయంగా అందజేశారు.ఆయన మాట్లాడుతూ అనారోగ్యం లేదా అత్యవసర పరిస్థితుల్లో పేద,మధ్యతరగతి ప్రజలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో దోహదం చేస్తుంది.నియోజకవర్గంలోని ప్రతి అర్హుడైన దరఖాస్తుదారునికి సమయానికి సహాయం అందేలా కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు.లబ్ధిదారులు,స్థానిక కాంగ్రెస్ నాయ కులు ఈ సహాయాన్ని అందించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞత లు తెలుపుతూ,ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముం దుండే కాట శ్రీనివాస్ గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా పూలమాల వేసి ఘనంగా నివాళులు

### - అర్పించిన నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కానుగంటి శ్రీశైలం

**యాదాద్రి ఆగస్టు 20 (పిసిడబ్ల్యు న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కానుగంటి శ్రీశైలం బుధవారం రోజున ఆలేరులోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు

# కాంట్రాక్ట్ కార్మికులతో శ్రమ దోపిడీ చూపిస్తున్న పరిశ్రమ యాజమాన్యం

**కార్మిక చట్టాలను అమలు చేయని యజమాన్యాలు.**

**వలస కార్మికుల చట్టాన్ని అమలు చేయడం లేదు.**

**కొత్తగా పెర్మనెంట్ చేయడం లేదు.**

**కాంటాక్ట్ కార్మిక సమస్యలపై ఉద్యమం.**

**ప్రమాదాలు జరిగితే పట్టించుకోవడం లేదు.**

**సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య...**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (పిసిడబ్ల్యు న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం బొల్లారం పారిశ్రామిక ప్రాంతం లోని వివిధ పరిశ్రమల వద్ద కార్మికుల సమస్యల పైన సర్వే చేయడం జరిగినది.ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులతో,వలస కార్మికులతో పరిశ్రమ యజమానులు దోపిడీకి పాల్పడుతున్నారని ఆయన అన్నారు, విపరీతంగా లాభాలు గడిస్తూ కార్మికుల సమస్యలు ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆయన తీవ్రంగా ఆరోపించారు. కార్మికులను శ్రమ దోపిడి ఆపకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు, కార్మిక చట్టాలను ఏ ఒక్కటి కూడా అమలు చేయడం లేదని ఆయన ఘాటుగా వాక్యాన్నిచ్చారు. కార్మిక చట్టాలు అమలు చేయకపోతే పరిశ్రమ ల వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు. వివిధ పరిశ్రమల వద్ద కార్మికుల సమస్యలపై సర్వే చేస్తుండగా అనేక ఆశ్చర్యకరమైన విషయాలు బయటకు వస్తున్నాయని ఆయన అన్నారు, పెద్ద పెద్ద పరిశ్రమల నుంచి మొదలు పెడితే చిన్న పరిశ్రమలు వారు కూడా ఏ ఒక్క పరిశ్రమ కూడా కార్మికుల చట్టాలు పటిష్టంగా అమలు చేయడం లేదని ఆయన అన్నారు. హార్టెక్స్, నికోమాక్, ఎక్సెల్ రబ్బర్, రానే బ్రేక్, మైలాన్, మ్యాట్రిక్స్, ఎమ్మెస్ ఎన్, ప్రవేశ, డాక్టర్ రెడ్డిస్, విజయ శ్రీ, థర్మల్ పవర్ తదితర కంపెనీల లో కార్మిక సమస్యలు అనేక ఉన్నాయని ఆయన అన్నారు, ఆర్టెక్స్ పరిశ్రమ మరీ కార్మికులను తీవ్రంగా మోసం చేస్తుందని ఆయన అన్నారు, ఓటి డబుల్ పేమెంట్ ఇవ్వడం లేదని, 12 గంటల డ్యూటీ చేయించుకుంటుందని, కనీస వేతనాలు కూడా అమలు చేయడం లేదని, స్కిల్ అండ్ సెమీ స్కిల్ పేమెంట్ చెల్లించడం లేదని, బోనస్ చెల్లించడం లేదని ఆయన అన్నారు. ఆర్టెక్స్ పరిశ్రమ యజమానియం పై అన్ని రకాల కేసులు వేస్తామని ఆయన హెచ్చరించారు, మాట్రిక్ష్ పరిశ్రమలో ఇతర పరిశ్రమలలో కార్మికులందరికీ ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయడంలో గోరంగా విఫలమయితున్నారని అన్నారు. ట్రాన్స్పోర్ట్ సౌకర్యం మరియు క్యాంటీన్ సౌకర్యాలు చాలా పరిశ్రమలలో లేవని ఆయన అన్నారు. కార్మికులను పర్మనెంట్ చేయాలని ఆయన హెచ్చరించారు, బోనస్ కూడా కొంతమంది చెల్లించడం లేదని అన్నారు ,చట్టప్రకారం బోనసు చెల్లించకపోతే కేసులు వేస్తామని ఆయన అన్నారు, ప్రమాదాలు కూడా జరుగుతుంటే ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, ప్రమాదాలు జరిగితే హాస్పిటల్లో అడ్మిట్ చేసి చేతులు దులుపుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు, నష్టపరిహారం గాని వైద్య ఖర్చులు గాని చాలా మందికి చెల్లించడం లేదని ఆయన వాపోయారు. ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని రాదే హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, ముత్యాలు, రాములు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆంబులెన్స్ డ్రైవర్లపై చర్య తీసుకోవాలి

**ప్రజల వద్ద బలవంతంగా వసూలు చేస్తున్నాం ప్రభుత్వ అంబులెన్స్ డ్రైవర్స్**

**పేరుకే ఫ్రీ అంబులెన్స్ డబ్బులు మాత్రం విపరీతంగా వసూలు చేస్తున్న డ్రైవర్స్**

**ప్రభుత్వ అంబులెన్స్ డ్రైవర్ల పైన చర్యలు తీసుకోవాలి సిపిఎం పార్టీ డిమాండ్**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (పిసిడబ్ల్యు న్యూస్):** ప్రభుత్వ ఆంబులెన్స్ డ్రైవర్ల పై చర్య తీసుకోవాలి ప్రజల వద్ద బలవంతంగా వసూలు చేస్తున్నాం ప్రభుత్వ అంబులెన్స్ డ్రైవర్స్ మా దగ్గర డబ్బులు లేవు అంటే కూడా వినడం లేదు ప్రభుత్వ హాస్పిటల్ కి వచ్చిన రోగుల నుండి బలవంతంగా అక్రమంగా వసూలు చేస్తున్న ప్రభుత్వ అంబులెన్స్ డ్రైవర్ల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలి సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం యాదగిరి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం యాదగిరి మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో ప్రభుత్వ హాస్పిటల్ లో అక్రమాలకు నిలయంగా ప్రభుత్వ హాస్పిటల్ అంబులెన్స్ డ్రైవర్లు తయారయ్యారని అన్నారు ప్రభుత్వ అంబులెన్స్ డ్రైవర్లకు ప్రభుత్వం వాళ్లకు లక్షల రూపాయలు జీతం ఇస్తున్నారు కానీ ప్రజల నుంచి బలవంతంగా ముక్కు పిండి వసూళ్లు చేస్తున్న ప్రభుత్వ ఆంబులెన్స్ డ్రైవర్లు అన్నారు ప్రభుత్వ హాస్పిటల్ కు వచ్చిన వాళ్ళు నిరుపేదలు, పేదలు వస్తారు కానీ ఎక్కడికి వచ్చిన వారి నుండి డబ్బులు అదనంగా వసూలు చేస్తున్నారు అయినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా దారుణమని అన్నారు హైదరాబాదుకు పోవడానికి రు 2,000 అవుతుంది కానీ ప్రభుత్వ అంబులెన్స్ డ్రైవరు మాత్రం రు,, 4000 రూపాయలు మరియు బత్తా రు,, 500 రూపాయలు ప్రజల నుండి బలవంతంగా వసూలు చేస్తున్న ప్రభుత్వ మాత్రం పట్టించుకోకపోవడం చాలా దారుణమని అన్నారు ప్రభుత్వం గొప్పలు చెబుతుంది కానీ హాస్పిటల్ లో మాత్రం ప్రభుత్వ ఆంబులెన్స్ డ్రైవరు విపరీతంగా వసూలు చేస్తున్నారు పేరుకే ఫ్రీ అంబులెన్స్ ఫ్రీ అంబులెన్స్ డ్రైవర్లు కూడా డబ్బులు విపరీతంగా వసూలు చేస్తున్నారని ఆయన అన్నారు ఇలాంటి ఫ్రీ అంబులెన్స్ ప్రభుత్వ హాస్పిటల్ అంబులెన్స్ డ్రైవర్ల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ప్రభుత్వము అంబులెన్స్ డ్రైవర్లకు జీతాలు ఇస్తుంది కానీ డబ్బులు వసూలు చేయడం ఏంటని అన్నారు ఇలాంటి డ్రైవర్లని ఉద్యోగం నుంచి తొలగించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు సిపిఎం నాయకులు మల్లేశం వీరేశం రాజు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల నేపథ్యంలో నీటిపారుదల శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి..

- ప్రజలను అప్రమత్తం చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (పిసిడబ్ల్యు న్యూస్):** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని నీటిపారుదల శాఖ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని.. ఎప్పటికప్పుడు చెరువుల పరిస్థితిని తెలుసుకుంటూ. ఇందుకు అనుగుణంగా ప్రణాళిక రూపొందించుకోవాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు.బుధవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చెరువుల పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ పరిధిలో మొత్తం 390 చెరువులు ఉండగా అందులో 80 చెరువులు అలుగులు పారుతున్నాయని తెలిపారు.రాబోయే రోజుల్లో మరిన్ని వర్షాలు కురియనున్న నేపథ్యంలో చెరువు కట్టల పటిష్టతను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని సూచించారు.అకస్మాత్తుగా చెరువు కట్టలు తెగిపోయే పరిస్థితులు ఏర్పడితే వెంటనే మూసివేసేలా సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలన్నారు. రెవెన్యూ. పంచాయతి రాజ్,మున్సిపల్,పోలీస్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని కోరారు. అతి త్వరలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ఈఈ భీమ్,డి ఈ రామస్వామి.ఏఈ లు, తదితరులు పాల్గొన్నారు.

# భారత దేశాన్ని టెక్నాలజీలో పరుగులు పెట్టించిన మహనీయుడు

- సాంకేతిక విప్లవానికి ఆద్యుడు
- దేశం కోసం ప్రాణాలు విడిచిన మహనీయుడు రాజీవ్ గాంధీ: నీలం మధు ముదిరాజ్
- చిట్కుల్‌లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (పిసిడబ్ల్యు న్యూస్):** భారత దేశాన్ని టెక్నాలజీలో పరుగులు పెట్టించి కొత్త సాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టి కమ్యూనికేషన్ రంగంలో నూతన సంస్కరణలు తెచ్చిన ఘనత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి దక్కుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టె డ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.బుధవారం రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరిం చుకొని చిట్కుల్లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ భారతదేశంలో కంప్యూటర్ విప్లవానికి బీజంపోసింది రాజీవ్ గాంధీ అని అన్నారు. ప్రపంచ దేశాలతో పోటీపడుతూ కంప్యూటర్ యుగానికి పెద్దపీట వేసి భారీ సంస్కరణలు తీసుకొని వచ్చి సాంకేతిక విప్లవాన్ని అభివృద్ధి దిశగా నడిపించారని కొనియాడారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అభివృద్ధి కోసం వివిధ రంగాలలోనీ టెలి కమ్యూనికేషన్ కంప్యూటర్ల ఉత్పత్తులపై ట్యాక్స్ లు తగ్గించి ఆ రంగాన్ని ప్రోత్సహిం చాడని తెలిపారు. ఆ సంస్కరణలతోనే ప్రస్తుతం దేశం టెక్నాలజీలో ముందుకు దూసుకుపోతుందని వివరించారు. దేశాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపించే ప్రయత్నంలో దేశం కోసం ప్రాణాలర్పిం చిన ఘనత ఆ మహనీయుడీ సొంతమన్నారు. భారత దేశ అభివృద్ధికి ఆయన ప్రవేశపెట్టిన సంస్కరణలు చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. ఆ మహానుభావుడిని ఆదర్శంగా తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణని ప్రపంచంలో అభివృద్ధి లో మేటిగా నిలిపేందుకు కృషి చేస్తున్నాడన్నారు.

# ప్రపంచ దోమల దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ

● మన ఆరోగ్యం మన చేతుల్లో...




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,ఆగస్టు 20,(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రపంచ దోమల దినోత్సవాన్ని పునస్కరించుకొని కాప్రా సర్కిల్ ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో నాచారం ఎర్రకుంట లో దోమ కాటు వ్యాధుల నివారణ పై అవగాహన ర్యాలీని సీనియర్ ఎంటమాలజిస్ట్ మాదవ రెడ్డి బుధవారం ప్రారంభించారు.ర్యాలీని ఉద్దేశించి సీనియర్ ఎంటమాలజిస్ట్ మాధవరెడ్డి మాట్లాడుతూ సర్ రోనాల్డ్ రాస్ అనే బ్రిటిష్ మిలిటరీ వైద్యుడు బేగంపేట లో 1897లో ఆగస్ట్ 20వ తేదీనమలేరియా వ్యాధి మనుషులకు వ్యాపిస్తుంది అని తనప్రయోగాల ద్వార ప్రపంచానికి తెలియజేయడంతో నోబెల్ బహుమతి కూడా లభించింది.ఆగస్టు 20వ తేదీన ప్రపంచ దోమల దినోత్సవంగా ప్రపంచం అంతా నిర్వహించు కుంటారని సీనియర్ ఎంటమాలజిస్ట్ మాధవరెడ్డి తెలిపారు.ఏఈ రమేష్ ఆధ్వర్యంలో ఎంటమాలజీ, శానిటేషన్, దవాకాన సిబ్బంది విభాగాల ఆధ్వర్యంలో ఎర్రకుంట లో దోమలు అభివృద్ధి చెందుటకు అనుకూల పరిస్థితులు వాటి అభివృద్ధి నిరోధించుటకు కావలసిన చర్యలు సూచించారు.ఈ కార్యక్రమంలోఏఎంహెచ్ ఓ డాక్టర్ మధుసూదన్ రావు, సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్,ఈఎఫ్ఏ నరసింహ గౌడ్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**చిట్యాల, ఆగస్టు 20(పీసీడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించుకోవడం మొదటగా కేక్ కట్ చేసి రాజీవ్ గాంధీ గారి చిత్రపటానికి పూల అలంకరణ చేసి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. అనంతరం స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది ఐటీ రంగాన్ని తీసుకొచ్చి ఈ దేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకువచ్చినటువంటి మహానాయకుడు రాజీవ్ గాంధీ గారని అలాగే భారత రాజ్యాంగం కల్పించినటువంటి 18 సంవత్సరాల యువతి యువకులకు మొదటగా ఓటు హక్కును కల్పించిన మహా వ్యక్తి రాజీవ్ గాంధీ గారని తెలియజేశారుఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమరయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ , బీసీ సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ , వికలాంగుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పిట్టల సాంబయ్య మండల కోఆప్షన్ సభ్యులు ఎండి రాజ్ మహమ్మద్ ,నాయకులు బుర్ర మల్లేష్ ఏరుగొండ గణపతి, నర్ర శివరామకృష్ణ పుల్ల సమ్మయ్య ,సరికొమ్ముల సదయ్య శనిగరం మొగిలి, అందుకుల రాజు పాల్గొన్నారు.

# నిరుపేదలకు నిత్యవసర సరుకుల పంపిణీ





**చిట్యాల, ఆగస్టు 20 (పీసిడబ్ల్యు న్యూస్):** చిట్యాల మండలం జూకల్ గ్రామంలో చేయూత పౌండేషన్ అధ్యక్షులు మ్యాదరి సునీల్ ఆద్వర్యంలో రిటేడ్ నిట్ ప్రోపేసర్ కునిశే ట్టి సుబ్బారావు. సుశీలదేవి దంపతుల సహకారంతో జూకల్ గ్రామంలో ఒక 25 మంది నీరుపేదలకు ఒక్కోక్కరికి 10 కిలోల బియ్యం.ఒక నూనె ప్యాకెట్.ఒక గోధుమ పిండి నిత్యవసర వస్తువులను జూకల్ గ్రామానికి పంపడం జరిగింది కునిశేట్టి సుబ్బారావు జన్మదినం అలాగే వారి కోడలు కూనిశెట్టి లక్ష్మి జన్మదినం సందర్భంగా వారు పేదలకు ఇవ్వడం జరిగింది అని చేయూత పౌండేషన్ అధ్యక్షుడు మ్యాదరి సునీల్ తెలిపారు ఈ కార్యక్రమం జూకల్ రావడానికి కృషి చేసిన అకినపెల్లి అనిల్ కుమార్ గారికి చేయూత పౌండేషన్ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పౌండేషన్ ప్రధాకార్యదర్శి ధనలక్ష్మి మాజీ ఎంపీటీసీ తిరుపతి గ్రామ కార్యదర్శి నవీన్ సొసైటి డైరెక్టర్ గుర్రం మహేందర్ సాంబామూర్తి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు..





**కరీంనగర్ టౌన్ ఆగస్టు 20(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈరోజు మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మొదట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలొ వారి ఫోటోకు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది, అనంతరం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో అధ్యక్షులు నగర సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని రాజీవ్ చౌక్ టవర్ వద్ద రాజీవగాంధీ విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారు చేసిన అభివృద్ధి గురించి మాట్లాడటం జరిగింది. ఈ కార్ర్యమంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ మొహమ్మద్ తాజొద్దిన్, కాంగ్రెస్ పార్టి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సహస్ర హత్య కేసు భవనంలోనే హంతకులు ఉన్నారా...? మిస్టరీ వీడేనా..!

**కూకట్‌పల్లి బాలిక సహస్ర హత్య కేసులో వీడని ఉత్కంఠ**

**నివాసముంటున్న భవనంలోని వారి పనేనని పోలీసుల అనుమానం**

**నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారణ**

**శరీరంపై 20 కత్తిగాట్లు.. పక్కా ప్రణాళికతోనే హత్యగా నిర్ధారణ**

**ఆర్థిక,వ్యక్తిగత కక్షల కోణంలో ముమ్మరంగా సాగుతున్న దర్యాప్తు**

**సొంతూరులో చిన్నారి అంత్యక్రియలు పూర్తి**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ నగరాన్ని ఉలిక్కిపడేలా చేసిన కూకట్‌పల్లి బాలిక సహస్ర (10) హత్య కేసులో మిస్టరీ ఇంకా వీడలేదు. ఈ దారుణానికి పాల్పడింది బయటి వ్యక్తులు కాదని, చిన్నారి నివాసముంటున్న జీప్లస్2 భవనంలోని వ్యక్తులేనని పోలీసులు ఒక అంచనాకు వచ్చారు. భవనం ప్రధాన ద్వారం నుంచి కొత్త వ్యక్తులు ఎవరూ లోపలికి రాలేదని తేలడంతో, దర్యాప్తు మొత్తం భవనంలోని నివాసితులపైనే కేంద్రీకృతమైంది. సోమవారం ఉదయం ఈ దారుణం జరగ్గా, దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఇప్పటివరకు నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అయితే, విచారణలో ఎలాంటి పురోగతి లభించకపోవడంతో మంగళవారం సాయంత్రం బాలిక తల్లిదండ్రులు కృష్ణ, రేణుకను కూడా పిలిపించి వివరాలు సేకరించారు. ఎవరితోనైనా ఆర్థిక లావాదేవీలు లేదా వ్యక్తిగత కక్షలు ఉన్నాయా అనే కోణంలో ఆరా తీస్తున్నారు.పోస్టుమార్టం ప్రాథమిక నివేదిక ప్రకారం సహస్ర శరీరంపై దాదాపు 20 కత్తి గాయాలున్నాయి. ఒక్క మెడపైనే 10 వరకు పోట్లు ఉండటం హత్య తీవ్రతకు అద్దం పడుతోంది. సోమవారం ఉదయం 9:30 నుంచి 10:30 గంటల మధ్య ఈ ఘాతుకం జరిగినట్లు అధికారులు భావిస్తున్నారు. ఆ సమయంలో చిన్నారి కేకలు విన్నామని పక్క భవనంలోని వారు చెప్పడం దీనికి బలం చేకూరుస్తోంది. ఇది ఆవేశంలో జరిగింది కాదని, బలమైన కక్షతో పక్కా ప్రణాళిక ప్రకారమే హత్య చేశారని పోలీసులు నిర్ధారణకు వచ్చారు.ఈ కేసులో భాగంగా భవనంలో నివసించే ఓ యువకుడు చేతబడి నెపంతో హత్య చేశాడనే ప్రచారం జరిగినా, పోలీసులు దానిని ధ్రువీకరించలేదు. సాంకేతిక ఆధారాలపైనే ప్రధానంగా దృష్టి సారించారు. ఘటనా స్థలంలో సేకరించిన వేలిముద్రలను అనుమానితుల వేలిముద్రలతో సరిపోల్చడం, సెల్ ఫోన్ డేటాను విశ్లేషించడం వంటి పనులను ముమ్మరం చేశారు. మంగళవారం ఉదయం బాలానగర్ డీసీపీ సురేశ్ కుమార్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కాగా, సహస్ర మృతదేహానికి సోమవారం రాత్రి ఆమె స్వగ్రామమైన సంగారెడ్డి జిల్లా మక్తాక్యాసారంలో అంత్యక్రియలు నిర్వహించారు.

# ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు



● జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

● యూరియా పంపిణీపై రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీస్,యంత్రాంగం చర్యలు తీసుకుంటుంది ● ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో ఫర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేయాలి ● రైతులను ఇబ్బంది పెడితే లైసెన్సులు రద్దు చేసి చర్యలు తీసుకుంటాం ● జిల్లా వ్యాప్తంగా ఎరువుల దుకాణాల తనిఖీ స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన యంత్రాంగం



**మహబూబాబాద్ జిల్లా,ఆగస్టు 20(పీసీడబ్ల్యూ న్యూస్):** దంతాలపల్లి,కురవి,మరిపెడమండలం లోని డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని ఇందిరాగాంధీ సెంటర్ వెంకటేశ్వర ఎరువులు దుకాణం, సాలార్ తండ ప్రాంతాలలోని ఫర్టిలైజర్ షాపులను, మరిపెడ మండలం ఎల్లంపేట స్టేజి,కురవి మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను,గోడౌన్ ల లోని ఎరువుల నిల్వలను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టాకు నమోదును అధికారులతో కలిసి పరిశీలించారు. ఎరువుల రైతులతో మాట్లాడారు.ఎరువుల గురించి ఆందోళన చెందరాదని సమృద్ధిగా నిలువలు ఉన్నట్లు తెలియజేశారు.యూరియాను కొనుగోలు చేసేటప్పుడు రైతులు భూమి వివరాలు ఆధార్ కార్డును పరిశీలించి ఇవ్వవలసిందిగా వ్యాపారస్తులకు సూచించారు.ఆన్లైన్ విధానం ఓపిఎంఎస్ ద్వారా మాత్రమే యూరియాను పంపిణీ చేయాలన్నారు. అనవసరంగా కృత్రిమ కొరత సృష్టించాలని చూస్తే,అధిక ధరలకు విక్రయించిన, అక్రమ నిలువలు చేసిన, శాఖపరమైన చర్యలు తీసుకొని లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని, వారు హెచ్చరించారు.రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం నుండి జిల్లాకు కావలసిన డిమాండ్ మేరకు యూరియాను తెప్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తెలియజేశారు.మరిపెడ మండలం తానంచర్ల, దంతాలపల్లిలోని అయ్యప్ప టెండరస్ ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేసిన (రెవెన్యూ) అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ షాపులోని స్టాక్ నిల్వలను, తీసుకున్న వారి రశీదు లను తనిఖీ చేశారు.ఈ తనిఖీలో వ్యవసాయ శాఖ అధికారులు,విజయనిర్మల, శ్రీనివాస్,నర్సింహారావు సంబందిత మండలాల తహసిల్దార్ లు,సునీల్ రెడ్డి, రాజేశ్వరరావు,కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా ఎరువుల దుకాణాలు నిర్వహిస్తున్న జిల్లాలోని (9) షాపుల లైసెన్సులు రద్దు

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల**




**మహబూబాబాద్, ఆగస్టు20(పి.సి.డబ్ల్యూ న్యూస్):** జిల్లాలో యూరియా కొరతను అధిగమించేందుకు వ్యవసాయ రెవెన్యూ పోలీస్ శాఖల సంయుక్త తనిఖీలలో భాగంగా అన్ని మండలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీల పంపిణీ అవుతున్న యూరియా నిల్వలను పకడ్బందీగా రైతులకు పంపిణీ చేయడానికి జిల్లా యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుందనీ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల అన్నారు.జిల్లాలోని ప్రైవేటు డీలర్ల యొక్క ఎరువుల నిలువలు యూరియా అమ్మకాలు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ ప్రైవేటు డీలర్ల ద్వారా వీరి నుండి వచ్చిన యూరియా నిలువలను కూడా వ్యవసాయ, పోలీస్, రెవెన్యూ, సంబంధిత టాస్క్ ఫోర్స్, సిబ్బంది ద్వారా నిత్యం పర్యవేక్షిస్తూ రైతులకు యూరియాను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాల ఎరువుల దుకాణాలను టాస్క్ ఫోర్స్ టీములు ముమ్మురంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని, ప్రభుత్వ ఎరువుల నియంత్రణ చట్టం 1985ను అతిక్రమించి ఎరువుల వ్యాపారం నిర్వహిస్తున్న జిల్లాలోని డోర్నకల్ 3, కురవి 2, మరిపెడ 1, చిన్న గూడూరు 1, నెల్లికుదురు 1, మహబూబాబాద్ 1, మొత్తం (9) ఎరువుల దుకాణదారుల లైసెన్సులను తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని, ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా వ్యాపారం నిర్వహిస్తున్న సలార్ తండా లోని ఒక షాప్ ఈశ్వరి ట్రేడర్స్ యజమానులకు షోకాజ్ మెమోలు ఇవ్వడం అయిందని వ్యవసాయ శాఖ అధికారిని ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా ప్రైవేటు ఎరువుల డీలర్స్ వారికి వచ్చే యూరియా, ఇతర ఎరువుల నిల్వలను పకడ్బందీగా స్టాక్ రిజిస్టర్లలో ఈపాస్ మిషన్లలో, పొందుపరిచి బిల్లుల రూపంలో రైతులకు ప్రతి భస్త అందించాలని, ఆదేశిస్తూ నిబంధనలు పాటించని ప్రైవేటు డీలర్లను వారి లైసెన్సులను రద్దు చేస్తామని అలాగే వారిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు,

# ఫర్టిలైజర్స్ షాపుల యజమానులు రైతులను ఇబ్బంది పెడితే లైసెన్సులు రద్దు చేసి చర్యలు తీసుకుంటాం

**యూరియాను అధిక ధరలపై ఎవరైనా అమ్మినట్లయితే నేరుగా అధికారులకు ఫిర్యాదు చేయాలి**

**యూరియా పంపిణీపై రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీస్,యంత్రాంగం చర్యలు తీసుకుంటుంది**

**మండల స్పెషల్ ఆఫీసర్ నరసింహస్వామి**



**కురవి ఆగస్టు 20:(పి.సి.డబ్ల్యూ న్యూస్):** కురవి మండల కేంద్రము నందు మహబూబాబాద్ జిల్లా కురవి మండలం రైతు వేదికలోని మండల స్పెషల్ ఆఫీసర్ నరసింహస్వామి సమక్షంలో మండల ఫర్టిలైజర్స్ షాపుల యజమానులుతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ నరసింహస్వామి మాట్లాడుతూ యూరియా పంపిణీపై రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీస్, యంత్రాంగం చర్యలు తీసుకుంటుంది.ఎరువుల రైతుల సంతకాలు తీసుకున్న తర్వాత మాత్రమే వారికి ఎరువులు అమ్మాలని,ఎరువుల అమ్మకాలు ఈ పాస్ మిషన్ ద్వారానే చేయాలని ఆదేశించారు.అక్కడ ఉన్న యూరియా నిల్వలను ఈపాస్ మిషన్లతో సరిపోల్చి తేడాలు ఉన్నాయెడల చర్యలు తీసుకుంటామని డీలర్లను హెచ్చరించారు.అలాగే యూరియా ను అధిక ధరలపై ఎవరైనా అమ్మినట్లయితే నేరుగా అధికారులకు ఫిర్యాదు చేయాలని రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ శ్రీమతి విజయ,ఎంపీడీవో వీరబాబు,మండల వ్యవసాయ అధికారి గుంటక నరసింహారావు, ఎస్సై జై కుమార్,పలు గ్రామాలకు ఫర్టిలైజర్స్ షాపుల యజమానులు చెందిన పాల్గొన్నారు.

# ముచ్చర్ల గ్రామంలో సీసీ కెమెరాలు ప్రారంభించిన ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి

**● ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవడం అభినందనీయం ● కుల, మత పార్టీలకతీతంగా గ్రామస్తులు కలిసి ఉండాలి**







**హన్మకొండ ఆగస్టు 20(పిసిడబ్ల్యు న్యూస్):** హన్మకొండ జిల్లా హాసన్ పర్తి మండలం ముచ్చర్ల గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను కాజీపేట ఏసిపి పింగిళి ప్రశాంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఏసీపీ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలాను గుణంగా ఆధునిక శాస్త్ర సాంకేతిక రంగాన్ని వాడుకోవడం ద్వారా గ్రామంలో ప్రశాంత వాతావ రణం ఉంటుందని అన్నారు కుల, మత, రాజకీయ పార్టీల కతీతంగా గ్రామస్తు లంతా కలిసి మెలిసి ఉండాలని, మద్య నిషేధం కోరుతూ గ్రామంలో బెల్ట్ షాపులను పూర్తిగా అరి కట్టడంలో గ్రామ అభివృద్ధి కమిటీ, యువత చేసిన కృషి అభినంద నీయమని, మిగతా గ్రామాలు కూడా ముచ్చర్ల గ్రామాన్ని ఆదర్శం గా తీసుకోవాలని అన్నారు. ఈ విషయంలో గ్రామస్థుల కు పోలీస్ శాఖ ప్రతినిత్యం అండగా ఉంటుందని అన్నారు. గ్రామం లో ఎలాంటి అసాంఘిక కార్య క్రమాలు జరిగిన వెంటనే పోలీస్ వారికి సమాచారం అందిస్తే తక్షణమే దోషులపై కఠినమైన చర్యలు తీసు కుంటామని అన్నారు. ముచ్చర్ల గ్రామంలో శాంతి భద్రత పరిరక్షణ కోసం నిర్విరామంగా కృషి చేస్తున్న గ్రామ పోలీస్ అధికారి నాగపూరి యాదగిరి గౌడ్ ను ఈ సందర్భంగా ఏసీపీ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్య క్రమంలో హాసన్ పర్తి సీఐ చేరలు, ఎస్సై రవి కుమార్, సిద్దయ్య, కాంగ్రెస్ నాయకులు దేవరకొండ అనిల్ కుమార్, గ్రామస్తులు కూడా మాజీ చైర్మన్ సంఘంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, పెద్ది ఇంద్రసేన రెడ్డి, మాడూరి మనోహర్, మండల రవీందర్, చల్ల వెంకటేశ్వర్ రెడ్డి సుర ప్రతాప్, దామెర శ్యామ్, సారయ్య మాట్టడ సాంబయ్య, ప్రతాప్, జితేందర్, సాంబరాజు, పులిగారి రాజేష్, సుర ప్రమోద్, రాము యాదవ్, కంచరకుంట్ల మల్లారెడ్డి, సుధాకర్ రెడ్డి రావుల యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ వల్లే నేను మంత్రి స్థాయికి ఎదిగా...

**● ఆయన ఇచ్చిన రిజర్వేషన్ వల్లనే నేను లీడర్‌గా నిలిచా...**

**● రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ**





**హన్మకొండ ఆగస్టు 20(పిసిడబ్ల్యు న్యూస్):** మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ నాడు ఆయన హయాంలో స్థానిక సంస్థల్లో ఇచ్చిన రిజర్వేషన్ల వ్లలనే తాను ఈనాడు మంత్రి స్థాయికి ఎదిగానని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ఆయన ఇచ్చిన రిజర్వేషన్ వల్లనే తాను లీడర్ గా నిలిచానని అన్నారు. బుధవారం రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా వరంగల్ ఎంజీఎం సెంటర్లో ని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశ యువత కు స్ఫూర్తి రాజీవ్ గాంధీ అని ఆయన ఈ దేశ సమగ్రతను కాపాడేందుకు ప్రాణాలర్పించారని మంత్రి కొండా సురేఖ కొనియాడా రు దేశంలో పారదర్శక పరిపాలన అందించడానికి సాంకేతి కతను జోడించాల ని ఆనాడు రాజీవ్ గాంధీ ఆలోచన చేశారని పేర్కొన్నారు. 18 ఏండ్లు నిండిన వారికి ఓటు హక్కును కల్పించి దేశ భవిష్యత్ ను నిర్ణయించే అవకాశం కల్పించారన్నారు. స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేష న్లు కల్పించిన దార్శనికు డన్నారు కంప్యూటరును దేశానికి పరిచయం చేసిన మహనీయుడన్నారు. టెలికాం రంగంతో దేశంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. రాజీవ్ స్ఫూర్తితో ఆనాడు హైదరాబాద్ లో హైటెక్ సిటీకి పునాది పడిందన్నారు రాజీవ్ స్ఫూర్తితో తెలంగాణ ను ఆర్థికంగా సామాజికంగా తమ నాయకుడు రేవంత్ రెడ్డి నేతృత్వం లో ముందుకు తీసుకెళుతున్నమన్నారు. సంక్షేమం, అభివృద్ధితో పాటు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ లాంటి సామాజిక సమస్య లకు పరిష్కారం చూపామ న్నారు. రాజీవ్ గాంధీని దేశ యువత స్ఫూర్తిగా తీసుకో వాలని మంత్రి సురేఖ సూచించారు.

# గొప్ప సంస్కరణవాది రాజీవ్: షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్ నగర్, ఆగస్టు 20(పిసిడబ్ల్యు న్యూస్):** ప్రధానిగా రాజీవ్ దేశంలో అనేక విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టారనీ షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.బుధవారం దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి నివాళీ వేడుకలు షాద్ నగర్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ... ప్రధానిగా రాజీవ్ దేశంలో అనేక విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. ఐటీ, టెలికాం రంగాల పురోగతికి ఎనలేని కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ గారు దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన కుటుంబం మొత్తం దేశానికి, దేశ ప్రజల సేవలకే అంకితమైందన్నారు. ప్రధానిగా రాజీవ్‌గాంధీ అనేక సంస్కరణలు తెచ్చి దేశాన్ని అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, నేతలు అగ్గనూర్ బస్వం, చెంది తిరుపతి రెడ్డి, ఇబ్రహీం, రఘు నాయక్,శ్రీనివాస్ యాదవ్, అందే మోహన్ ముదిరాజ్,బాబా అలీ ,బాలరాజు గౌడ్, శ్రీకాంత్ రెడ్డి,శ్రీను నాయక్,సురేష్ రెడ్డి, వీరశం, నీరటి వాసు, జగదీశ్, సీతారాం,శ్రీనివాస్, ముబారక్ అలీ ఖాన్, ఖదీర్, బచ్చలి నరేష్, తుపాకుల శేఖర్, శేఖర్,మసూద్ ఖాన్,షఫీద్దీన్, సాయి కిరణ్, రాజేష్ గౌడ్,, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ పట్ల కాంగ్రెస్‌కు ఉన్న చిత్తశుద్ధిని గ్రహించాలి...



**● ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా బీసీ అభ్యర్థిని రెఫర్ చేయని రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంతో రాజకీయ డ్రామాలు చేస్తుంది.. ● బీసీ అభ్యర్థిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెట్టిన ఎన్డీఏ సర్కార్.. ● తెలంగాణకు 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించినందుకు కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు... ● బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్..**



**కరీంనగర్,ఆగస్టు20(పీసీడబ్ల్యూ న్యూస్):** బీసీల అభ్యున్నతి పట్ల కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి చిత్తశుద్ధి లేదని, ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా కనీసం ఒక బీసీ అభ్యర్థిని కూడా రెఫర్ చేయలేని దుస్థితిలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఉందనిబిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ఘాటుగా విమర్శి ంచారు . బుధవారం కరీంనగర్లో ఆయన మాట్లాడు తూ కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి, తెలంగాణకు చెందిన రిటైర్డ్ సుప్రీం కోర్టు న్యాయ మూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరును అభ్యర్థిగా ప్రకటించారని తెలిపారు. ఏ రాజకీయ పార్టీకైనా, ఏ కూటమికైనా వారి ఇష్టానుసారం అభ్యర్థిని ప్రకటించుకోవచ్చునీ, . దీనిపై ఎవరికి అభ్యంతరం లేదన్నారు. అయితే, కాంగ్రెస్ పార్టీ చెప్పేది వేరు, చేసేది వేరు. ఆచరణలో చెప్పింది కనిపించడం లేదని, సమతుల్యత ఏమీ పాటించడం లేదని తెలిపారు.నిత్యం కాంగ్రెస్ పార్టీ బీసీ జపమే చేస్తోంది. కానీ అభ్యర్థుల ఎంపికలో మాత్రం ఈ రాష్ట్రంలో గాని, దేశంలో గాని ఒక్క ఓబీసీ అభ్యర్థి కూడా దొరకకపోవడం కాంగ్రెస్ పార్టీ దుస్థితిని బయటపెట్టిందన్నారు.రాహుల్ గాంధీ తానే ఓబీసీల ఉద్ధారకుడని చెప్పుకుంటున్నాడు. ఆయన తర్వాత రేవంత్ రెడ్డి తెలంగాణనే రోల్ మోడల్ అంటున్నాడు. కానీ వీరి మాటలు, మాయమాటలే తప్ప ఆచరణలో ఏదీ జరగడం లేదని ఘాటుగా విమర్శించారు.కులగణన చేశామని గొప్పలు చెప్పుకుంటూ ఢిల్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కానీ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా బీసీ వర్గానికి చెందిన వ్యక్తిని కూడా నిలబెట్టలేకపోవడం కాంగ్రెస్ పార్టీ అసలు స్వరూపాన్ని బట్టబయలు చేసిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, నిజానికి బీసీ వ్యతిరేక ధోరణి ప్రదర్శిస్తోందన్నారు. బీసీ అభ్యర్థిని ఉపరాష్ట్రపతిగా నిలబెట్టిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదేనన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, అలాగే ఆర్థికంగా వెనుకబడిన ఓసీలకు అండగా ఉండేది బిజెపి మాత్రమేన న్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఎరువుల కొరతను తీర్చడానికి కేంద్ర ప్రభుత్వం 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను తక్షణం అందించడానికి చర్యలు తీసుకున్నందుకు ప్రధాని మోదీ ,కేంద్ర మంత్రులకు ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# హుజురాబాద్‌లో బీజేపీ పార్టీకి భారీ షాక్...

**● కెసిఆర్ కౌశిక్ రెడ్డి నాయకత్వంలో బిజెపి ముఖ్య నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు ● ఈటెల రాజేందర్ ముఖ్య అనుచరులు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అద్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు**







**హుజురాబాద్,ఆగస్టు20(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ రాజకీయాల్లో మరో మలుపు నమోదైంది.ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యం లో ప్రజా సేవ పట్ల ఆయన చూపుతున్న ప్రేమ మరియు బిఆర్ఎస్ పార్టీ నే తెలంగాణకు శ్రీరామ రక్షా కెసిఆర్ మళ్ళీ తెలంగాణకు ముఖ్యమంత్రి కావలి అని పలువురు ముఖ్యనేతలు బిజెపి పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.**బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు:**అనుమళ్ల శామ్‌సుందర్ రెడ్డి (సింగిల్ విండో చైర్మన్ జూపాక )కట్కూరి మల్లా రెడ్డి(వార్త మల్ల రెడ్డి )కట్కూరి కోమల్ రెడ్డి ఉప సర్పంచ్ అనుమళ్ల రాజి రెడ్డి (సీనియర్ నాయకులు) వారు మాట్లాడుతూ భాజపా పార్టీ ప్రజల కోసం ఏం చేయలేకపోయింది. హుజురాబాద్ అభివృద్ధి కేవలం కౌశిక్ రెడ్డి నాయకత్వంలోనే సాధ్యం. ప్రజా సంక్షేమం పట్ల ఆయన చూపుతున్న నాయకత్వం మాకు ఎంతో నమ్మకం కలిగించింది. అందుకే మేమంతా ఏకగ్రీవంగా బిఆర్ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నాం రేపు జరిగే అన్ని స్థానిక సంస్థల ఎన్నికలో హుజురాబాద్ లో గెలిపించుకుంటాం బిఆర్ఎస్ పార్టీ కోసం కష్టపడి పని చేస్తాం అని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ హుజురాబాద్ ప్రజల కోసం నా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది. బిఆర్ఎస్ పార్టీ లో చేరిన నాయకులకు శుభాకాంక్షలు తెలుపుతూ అందరం కలిసి స్థానిక సంస్థలో హుజురాబాద్‌లో BRS జండా ఎగరవేస్తాం అని తెలిపారు బిఆర్ఎస్ పార్టీ శక్తి మరింతగా పెరిగి, ప్రజా ఆశయాలు నెరవేరే దిశలో ముందుకు సాగుతుంది" అని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బాండ శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్మన్ గందె శ్రీనివాస్ మాజీ ఎంపీపీ సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులూ శాంతన్ రెడ్డి పాల్గొన్నారు.

# శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నైతిక విలువలతో కూడిన వ్యక్తిత్వ వికాసం అనే అంశంపై సెమినార్

**● ముఖ్య అతిథిగా హైదరాబాద్ రామకృష్ణ మఠ్ అధ్యక్షులు స్వామి బోధమయానందజీ**






**హైదరాబాద్, ఆగస్టు 20(పిసిడబ్ల్యు న్యూస్):** భవిష్యత్ తరాల బాల బాలికలు నైతిక విలువలతో కూడిన వ్యక్తిత్వ వికాసం ఎలా పెంపొందించుకోవాలి అనే అంశంపై "సెమినార్" హనుమకొండ శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు కటంగూరు సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. దీనిలో ముఖ్య అతిథి హైదరాబాద్ రామకృష్ణ మఠ్ అధ్యక్షులు స్వామి బోధమయానందజీ ప్రధాన వక్తగా భవిష్యత్ తరాల పిల్లలు నైతిక విలువలతో కూడిన వారి వ్యక్తిత్వ వికాసం, సర్వతోముఖాభివృద్ధి సభ్య సమాజానికి,దేశ పురోగమనానికి ఎలా దోహదపడుతుందో పలు ఉదాహరణలతో తమ సందేశంలో తెలియ జేశారు.ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ...పిల్లలలో, ఉపాధ్యాయులలో ఆత్మవిశ్వాసము,ఆత్మ నిబ్బరం, దేశభక్తి మొదలైన విషయాల గురించి విశదీకరించారు. ప్రతి విద్యార్థి స్వామి వివేకానంద చెప్పినట్లుగా ఒక సింహం వలె తయారవ్వాలని శారీరకంగా, మానసికంగా, బాగా బలిష్టంగా ఉన్నప్పుడే దేశం బాగా అభివృద్ధి చెందుతుందని స్వామి బోధమయానంద ఉద్ఘాటించారు.వివేకానంద భావ ప్రచార పరిషత్ తెలంగాణ బాధ్యులు సూర్యప్రకాష్ భవిష్యత్ తరాలకు వివేకానంద బోధనలను అవగాహన కల్పించినట్లు తమ సంస్థ కృషిని వివరించారు.లక్ష్మణాచారి మాట్లాడు తూ, పిల్లలు స్వామి వివేకానంద బోధనలను అనుసరిం చాలని వారు నడిచిన మార్గంలో నడిస్తే భవిష్యత్తు చాలా బాగుంటుందని,ఎటువంటి అపోహలకి, అపశృతులకు తావీయకుండా, అవమానాలకి గురికా కుండా,సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదుగాలని తెలియజేశారు. హడుప్సా ప్రధాన కార్యదర్శి మాడుగుల సంతోష్ రెడ్డి మాట్లాడుతూ ఈ సెమినార్ లో పాల్గొనడం మా పిల్లల అదృష్టంగా ఇలాంటి కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. కార్యక్రమంలో శారద విద్యానికేతన్ వరంగల్ కరస్పాండెంట్ మరియు సేవా సమితి ఆదర్శ ధర్మకర్త సురేష్ రామకృష్ణ సేవా సమితి భవన నిర్మాణానికి స్వామి బోధమయానందజీ సమక్షంలో మరో 50 వేల రూపాయల చెక్కును విరాళంగా అందజేసి విశిష్ట ధర్మకర్త గా ఇవ్వబడిన దాతృత్వం ప్రశంసనీయమైందని సేవా సమితి అధ్యక్షులు కటంగూరు సత్యనారాయణ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ సభ్యులు స్వామి వివేకానంద పోస్టర్ ఆవిష్కరించారు.హాజరైన విద్యార్థిని విద్యార్థులందరికీ స్వామి వివేకానంద పుస్తకాలతో పాటు వివేకానంద పోస్టర్ని కూడా బహూకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో "హడుప్స" సభ్య విద్యాసంస్థల ప్రిన్సిపల్స్ కరస్పాండెన్స్,రామారావు,వెంకట్ రెడ్డి,వెంకటరమణ తదితర ఉపాధ్యాయులు మరియు 8 నుండి 10 తరగతులకు చెందిన బాలబాలికలు దాదాపు 1200 మంది పాల్గొన్నారు. సేవా సమితి బాధ్యులు శ్రీనివాస స్వామి,విష్ణువర్ధన్ రెడ్డి,కేవిరావు, సూర్య, అరుణ్, విష్ణు,భద్ర,స్వరూప,అంజనీ దేవి, సరోజనమ్మ, లక్ష్మీ రావు,పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# హరిహరవీరమల్లు ఓటీటీలో క్లైమాక్స్‌లో కట్స్



పవన్ కల్యాణ్ తొలి పాన్ ఇండియా సినిమా 'హరి హర వీరమల్లు' ఓటీటీ ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. అయితే, ఈ సినిమా థియేటర్ వెర్షన్‌లో కొన్ని మార్పులు చేసి ఓటీటీలోకి అందుబాటులోకి తెచ్చారు. థియేటర్‌లో ఈ సినిమా విడుదలైనప్పుడు ఇందులోని కొన్ని సన్నివేశాలపై విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. కొన్ని సీన్స్‌లోని వీఎఫ్ఎక్స్ విషయంలో మరింత శ్రద్ధ వహించాల్సిందని కామెంట్స్ వినిపించాయి. ఇప్పుడు ఆ సన్నివేశాలను ఓటీటీ– వెర్షన్‌లో తొలగించినట్లు– సమాచారం. ముఖ్యంగా గుర్రపు స్వారీ సన్నివేశం, పవన్ కల్యాణ్ బాణం గురిపెట్టే సీన్స్‌ను థియేటర్లో విడుదలైన తర్వాత మార్పులు చేశారు. అయితే ఓటీటీలో ఈ సన్నివేశాలను పూర్తిగా కట్ చేశారని నెటిజన్లు పేర్కొంటున్నారు. క్లైమాక్స్‌లోనూ కొన్ని మార్పులు చేసినట్లు– తెలుస్తోంది. అసుర హననం పాట తర్వాత పార్ట్2 ప్రకటనతో సినిమాను పూర్తి చేశారట. –క్లైమాక్స్‌లో వచ్చే బాబీదేవోల్ సంభాషణలు, కొన్ని యాక్షన్ సన్నివేశాలను కూడా తొలగించారట. మొత్తం మీద చిత్రబృందం దాదాపు 15 నిమిషాల ఫుటేజ్‌ను కట్ చేసి ఓటీటీలో విడుదల చేసినట్లు– తెలుస్తోంది. జులై 24న పాన్ ఇండియా స్థాయిలో విడుదలైన ఈ మూవీ వన్‌మ్యాన్ షోగా పవన్ అభిమానులను ఆకట్టుకుంది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ మూవీని రెండు భాగాలుగా తెరకెక్కించారు.

# పరదా విజయం సాధిస్తుందన్న నమ్మకం ఉంది




సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్‌ను పట్టించుకోవడం మానేసినట్లు నటి అనుపమ పరమేశ్వరన్ కుండబద్దలు కొట్టారు. సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్‌ను పట్టించుకోను. నేను పరదా పోస్టర్స్ షేర్ చేసినప్పుడు కూడా కొందరు దీనికి నెగెటివ్ కామెంట్స్ పెట్టారు. 'అట్టర్ ఫ్లాప్ అవుతుంది' అన్నారు. ఆ వ్యాఖ్యలు మా సినిమాను నిర్ణయించలేవు. ఒకవేళ నిజంగానే ఇది ప్రేక్షకాదరణ పొందలేకపోయినా.. నేను ఒక మంచి సినిమా తీశాననే సంతృప్తి నాకు జీవితమంతా ఉంటుంది. ఆమె ప్రధాన పాత్రలో ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించిన 'పరదా' ఆగస్టు 22న విడుదలకు సిద్ధమైంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కెరీర్‌కు సంబంధించిన ఆసక్తికర విషయాలను ఆమె పంచుకున్నారు.

కెరీర్ ప్రారంభించిన తొలినాళ్లలో ఇలాంటి కామెంట్స్ విని బాధ పడేదాన్ని. అనుభవం వచ్చే కొద్దీ ఇవి చాలా చిన్న విషయాలుగా కనిపిస్తాయి. గతంలో ప్రతి పోస్ట్‌కు వచ్చిన కామెంట్స్ అన్నీ చదివేదాన్ని. ఇప్పుడు నేను చెప్పాలనుకున్న విషయం చెప్పేసి వదిలేస్తున్నా. ఎవరెన్ని మాటలన్నా మనం జీవితంలో ముందుకు వెళ్లాల్సిందే అని అర్థం చేసుకున్నప్పుడు ఇవి చాలా చిన్న విషయాలుగా కనిపిస్తాయన్నారు. టిల్లు స్క్వేర్ తర్వాత నేను మాట్లాడే విధానంలోనూ మార్పు వచ్చింది. ఆ సినిమా విడుదలకు ముందు నాపై చాలా నెగెటివిటీ– వచ్చింది. రిలీజ్ అయ్యాక ప్రశంసలు వచ్చాయి. –ట్రైలర్ విడుదలయ్యాక నెగెటివిటీ– వస్తుందని తెలిసే ఆ పాత్రను ఎంపిక చేసుకున్నాను. అలాంటి రోల్స్‌ను అంగీకరించడమే ఒక సవాలు. వాటిని ఓకే చేయాలంటే ధైర్యం కావాలి. ఆ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూల్లో ఎన్నో ఇబ్బందికర మైన ప్రశ్నలు అడిగారు. అలాంటి ప్రశ్నలు కేవలం మహిళలనే అడుగుతారు. హీరోలను ఎందుకు అడగరు?. వాళ్లకు వ్యూస్ రావడం కోసమే అలా ఇబ్బందికరమైన ప్రశ్నలు అడుగుతారు. వాటికి సమాధానాలు చెప్పలేకపోయానని తెలిపారు.

# మంచి లవ్ స్టోరీ కోసం మోక్షజ్ఞ చూపు

## బాలయ్య వారసుడి ఎంట్రీపై నారా రోహిత్





నందమూరి అభిమానులతో పాటు– సినీ ప్రియులంతా బాల్య నటవారసుడు మోక్షజ్ఞ ఎంట్రీ కోసం ఎదురుచూస్తున్నారు. తాజాగా మోక్షజ్ఞ లుక్ కూడా ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై నటుడు నారా రోహిత్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇండస్ట్రీకి వచ్చేందుకు ఈ నందమూరి వారసుడు చాలా ఆసక్తిగా ఉన్నాడని తెలిపారు. ఇటీవల మోక్షజ్ఞతో మాట్లాడినప్పుడు కూడా స్క్రిప్ట్ కోసం చూస్తున్నట్లు– చెప్పాడు. ఈ ఏడాది చివర్లో, లేదంటే వచ్చే సంవత్సరం ప్రారంభంలో అతని ఎంట్రీ ఉండే అవకాశం ఉంది. ఇండస్ట్రీకి రావడం కోసం అతడు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నాడు. సినిమాల కోసమే లుక్ మార్చుకున్నాడు. గతంలో లుక్ కంటే ఇప్పుడు చాలా మార్పు వచ్చింది. ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీ కోసం వెతుకుతున్నట్లు– ఈ మధ్య కలిసినప్పుడు చెప్పాడు. అలాంటి కథ ఉంటే ఈ ఏడాదిలోనే ఎంట్రీ– ఉండే అవకాశం ఉందని నారా రోహిత్ తెలిపారు. బాలకృష్ణతో తన మల్టీ స్టారర్‌పై నారా రోహిత్ స్పందించారు. గతంలో స్క్రిప్ట్ రెడీ చేసినట్లు– చెప్పారు. కథ రెడీ చేశారు. మా ఇద్దరికీ లుక్ టెస్ట్ కూడా చేశారు. కథ నచ్చింది. కానీ, ఆ సమయంలో ఆయనకు వరుస సినిమాలు, ఎలక్షన్స్ ఉండడంతో అది పట్టాలెక్కలేదు. బాలయ్య నటించిన మరో సినిమాలోనూ నేను అతిథి పాత్రలో చేయాల్సిఉంది. కానీ, అది కూడా కొన్ని కారణాల వల్ల కుదర్లేదు. ఆ సినిమా స్థానంలోనే ఆయన 'లెజెండ్' చేశారు. భవిష్యత్తులో బాలయ్యతో కలిసి నటించే అవకాశం వస్తే కచ్చితంగా చేస్తాను. ఆ రోజు కోసమే ఎదురుచూస్తున్నా అని నారా రోహిత్ చెప్పారు. ప్రస్తుతం నారా రోహిత్ నటించిన 'సుందరకాండ' విడుదలకు సిద్ధంగా ఉంది. ఆయన కథానాయకుడిగా కొత్త దర్శకుడు వెంకటేశ్ నిమ్మలపూడి తెరకెక్కించిన చిత్రమిది. శ్రీదేవి విజయ్‌కుమార్, వృతి వాఘని కథానాయికలు. ఈనెల 27న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది.

# ఫౌజీ నుంచి ప్రభాస్ లుక్ లీక్

## అలాంటివి షేర్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరిక



హను రాఘవపూడి, ప్రభాస్ కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకెక్కుతోన్న 'ఫౌజీ' సినిమా నుంచి ప్రభాస్ లుక్ లీకైంది. అందులో ఈ హీరో వింటేజ్ లుక్‌లో కనిపించడంతో అది క్షణాల్లో వైరలైంది. నెటిజన్లు దాన్ని తెగ షేర్ చేశారు. తాజాగా దీనిపై నిర్మాణ సంస్థ స్పందించింది. కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. ఈ సినిమా కోసం ఎంతోమంది ఎదురుచూస్తున్నారని మాకు తెలుసు. చిత్రీకరణ సమయంలో సెట్స్ నుంచి ఓ ఫొటో బయటకు వచ్చిన విషయం మా దృష్టికి వచ్చింది. మీకు అద్భుతమైన సినిమాటిక్ అనుభవాన్ని ఇచ్చేందుకు మేం నిరంతరం కృషి చేస్తున్నాం. ఇలాంటి లీక్‌లు మా టీమ్ నైతికతను దెబ్బతీస్తాయి. అనధికారికంగా ఎవరైనా ఈ సినిమా ఫొటోలు షేర్ చేస్తే వారి ఖాతాలను తొలగించడమే కాకుండా సైబర్ నేరంగా పరిగణిస్తాం. వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని నిర్మాణ సంస్థ తెలిపింది. ఇక 'ఫౌజీ' విషయానికొస్తే.. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. విభిన్నమైన కథ, భారీ బడ్జెట్‌తో సిద్ధమవుతోంది. ప్రభాస్‌కు జంటగా సోషల్‌మీడియా స్టార్ ఇమాన్వీ నటిస్తున్నారు. ఇందులో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నారు. 1940వ దశకంలో జరిగే కథగా.. మాతృభూమి ప్రజలకు న్యాయాన్ని అందించడానికి ఓ యోధుడు చేసే పోరాటంగా మూవీ రానుంది. వాస్తవ సంఘటనలకు కొంత ఫిక్షన్ జోడించి హను రాఘవపూడి ఈ కథను సిద్ధం చేశారు.



# రౌడీ జనార్ధన్ ప్లాన్ ఏంటీ..?

విజయ్ దేవరకొండ కింగ్ మీద చాలా హోప్స్ పెట్టుకున్నాడు. జెర్సీ తర్వాత గౌతం తిన్ననూరి నుంచి వస్తున్న సినిమా కాబట్టి ఈ మూవీపై భారీ హైప్ ఉంది. ఐతే ఈ సినిమా విషయంలో ఆడియన్స్ అంచనాలు తారుమారయ్యాయి. విజయ్ వరకు ఓకే కానీ సినిమాను గౌతం ఫుల్ సాటిస్ఫైడ్ గా తీయడంలో విఫలమయ్యాడు. ఐతే కింగ్ డమ్ తో కమర్షియల్ హిట్ కొట్టాలని చూసిన విజయ్ కి నిరాశ తప్పలేదు. సినిమా విషయంలో ఎక్కడ తప్పు జరిగింది అన్న విశ్లేషణలు చేస్తున్నారు. కింగ్ డమ్ కి సీక్వెల్ కూడా ఉందని హింట్ ఇచ్చారు. మరి రిజల్ట్ చూశాక సీక్వెల్ ని తీస్తారా లేదా అన్నది చూడాలి.

ఇక ఇదిలాఉంటే విజయ్ దేవరకొండ నెక్స్ట్ రౌడీ జనార్ధన్ అనే సినిమా చేస్తున్నాడు. రవికిరణ్ కోలా డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో మహానటి కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తుందని తెలుస్తుంది. దిల్ రాజు నిర్మిస్తున్న రౌడీ జనార్ధన్ సినిమా ఇప్పటికే సెట్స్ మీద ఉంది. ఈ సినిమా రాయలసీమ బ్యాక్ డ్రాప్ లో లవ్ కం యాక్షన్ ఎంటర్టైనర్ గా వస్తుంది. విజయ్ దేవరకొండ కెరీర్ లో ఫస్ట్ టైం రాయలసీమ నేపథ్యంలో సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాలో చేస్తున్న కారణంగానే ఆమధ్య కింగ్ డం ఈవెంట్ తిరిపతిలో జరిగితే చితూరు యాసలో మాట్లాడాడు విజయ్.

ఐతే కింగ్ డ మొదటి షోతో పాజిటివ్ టాక్ తో మొదలైనా చిన్నగా యావరేజ్ టాక్ తెచ్చుకుని ఫైనల్ గా ఫెయిల్యూర్ అటెంప్ట్ అయ్యింది. ఈ సినిమా ఇంకా బ్రేక్ ఈవెన్ కాలేదని టాక్. ఐతే ఈ టైంలో రౌడీ జనార్ధన్ మీదే తన హోప్స్ పెట్టుకున్నాడు విజయ్ దేవరకొండ. ఆల్రెడీ వరుస ఫ్లాపులతో దిల్ రాజు కూడా విజయ్ సినిమా మీదే గురి పెట్టుకుని ఉన్నాడు.విజయ్ దేవరకొండ రౌడీ జనార్ధన్ ఇటు నిర్మాతకు, అటు హీరోకి ఒక మంచి హిట్ ఇవ్వాలి. ఐతే రౌడీ జనార్ధన్ అప్డేట్స్ విషయంలో మేకర్స్ ఆచి తూచి అడుగులేస్తున్నారు. సినిమా రిలీజ్ ఎప్పుడన్న క్లారిటీ లేదు. చెప్పడానికి అయితే 2026 సమ్మర్ కి తెచ్చే ప్లాన్ ఉందట. రౌడీ జనార్ధన్ విజయ్ కి పర్ఫెక్ట్ టైటిల్. విజయ్ ని మీడియాలో అంతా కూడా రౌడీ బోయ్ అనేస్తారు. అంతేకాదు విజయ్ దేవరకొండ కూడా తన ఫ్యాన్స్ ని రౌడీస్ అని పిలుస్తాడు. విజయ్ దేవరకొండ క్లాత్ బ్రాండ్ నేం కూడా రౌడీనే. సో ఇన్ని కలిసి వచ్చేలా టైటిల్ ఉంది కాబట్టి సినిమాకు ఇది కలిసి వచ్చే అంశమే అని చెప్పొచ్చు.విజయ్ దేవర కీర్తి సురేష్ చేసిన మహానటి సినిమాలో నటించాడు. కానీ కీర్తి సురేష్ తో సీన్స్ లేవు. ఐతే రౌడీ జనార్ధన్ లో ఈ ఇద్దరు కలిసి నటిస్తున్నారు. ఈ సినిమానే కాదు దిల్ రాజు బ్యానర్ లో వస్తున్న ఎల్లమ్మ సినిమాలో కూడా కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తుంది.